ఆర్టీసీ బస్సు ఢీకొని యువకుడి మృతి

కొడంగల్,అగష్టు 26ప్రభాతవార్త

ద్విచక్ర వాహనంపై వెళ్తున్న యువకుడు ఆర్టీసీ బస్సును ఎదురుగా వెళ్ళి ఢీకొట్టడంతో యువకుడు మృతిచెందాడు.ఎస్సై సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం బొంరాస్‌పేట్ మండలంలోని ఎక్కెపల్లి గ్రామానికి చెందిన తలారీ వినోద్(21) మంగళవారం ఉదయం ద్విచక్ర వాహనం టీఎస్34 కే 7493 స్వగ్రామం ఎక్కెపల్లి నుండి కొడంగల్‌కు వస్తుండగా పట్టణంలోని రాయల్‌కేఫ్ హోటల్ ఎదురుగా వస్తున్న హైద్రాబాద్ డిపోకు చెందిన టీఎస్ 34జడ్ 0020 నెంబర్ గల ఆర్టీసీ బస్సును రాంగ్ రూట్‌లో వచ్చి ఢీకొట్టడంతో మృతి చెందాడు.మృతుడికి తల్లి మాత్రమే ఉంది.ఓ ప్రైవేట్ కంపెనీలో డెలివరీ బాయ్‌గా పనిచేసేవాడు.మృతుడి బాబాయ్ రాంచందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

మళ్లీ మొదలైన వాన

జిల్లేడు చౌదరిగూడెం, అగస్టు, 26, (ప్రభాతవార్త):

జిల్లెడు చౌదరిగూడ మండలంలో వర్షం మంగళవారం నుంచి వర్షం కురువడం మొదలైంది. గత మూడు రోజుల నుంచి వర్షం కురువడం నిలిచి పోవడంతో రైతులు తమ పొలాల్లో గల పనులను వేగవంతంగా చేసుకున్నారు. మంగళవారం మద్యహ్నం నుంచి వర్షం కురువడం మొదలు కావడంతో వ్యవసాయ పనులకు ఆటకం కలుగుతుందని రైతులు వాపోతున్నారు. వర్షం నిరంతరం కురువడం వల్లన కొన్ని పంటలు నష్టపోయే అవకాశం ఉందని అంటున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు చెరువులు కుంటలు నిండి అలుగు పారే అవకాశాలు ఉన్నాయని మండల వాసులు అంటున్నారు. వర్షాల వల్లన ఇప్పటి వరకు ఎలాంటి నష్టం జరగలేదని అధికారులు తెలిపారు.

మందుల మాయాజాలం

- ఎడాపెడా ఔషధాల ధరలు పెంపు
- ఫార్మా కంపెనీలపై నియంత్రణ కరవు
- దండిగా డాక్టర్ల చేతివాటం
- లబోదిబోమంటున్న రోగులు

ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :

మందుల కంపెనీల మాయాజాలం మితిమీరుతోంది. మార్కెట్లో అల్లోపతి ఔషధాల ధరలు తరచూ పెంచేస్తున్నారు. కొండెక్కి కూర్చున్న ఔషధాలను కొనలేక రోగుల ఉసూరుమంటున్నారు. జూన్ నుంచి ఇప్పటి వరకు పలు మందు బిళ్లల ధరలను 10 శాతం పెంచేశారు. యేడాది వ్యవధిలో నాలుగైదు సార్లు పెంచుతున్నా నియంత్రణ కరువైంది. ప్రభుత్వాలు ఫార్మా కంపెనీలపై ఉదాసీనంగా వ్యవహరిస్తున్నాయని విమర్శలు వస్తున్నాయి. ఇదేమిటని ప్రశ్నించలేని పేద రోగులు మందులు కొనాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రత్యేకించి దీర్ఘకాలిక రోగాల బాధితులకు నెలనెలా ఔషధాల కొనుగోలు భారంగా మారింది. వీటి ధరల పెంపునకు ప్రధాన కారణం పలువురు డాక్టర్ల చేతివాటమేనని సర్వత్రా ఆరోపణలు వస్తున్నాయి. మార్కెట్లో టామాటా ధర పెరిగితే రైతులతో బేరమాడే జనం మెడికల్ షాపుల్లో ఔషధాలను కిమ్మనకుండా కొంటున్నారు. ఔషధాల విక్రయాలలో పెద్ద మాయాజాలం కనిపిస్తోంది. ఫార్మా కంపెనీలు తక్కువ ఖర్చుతోనే మందులు తయారీ చేస్తున్నా పలువురు ప్రైవేట్ డాక్టర్లకు ఆఫర్లు ఇస్తున్నారని తెలిసింది. ఒక బాక్స్ ఔషధాలు కొనుగోలు చేస్తే ఆరు నుంచి 9 బాక్సులను సదరు డాక్టర్లకు ఉచితంగా పలు కంపెనీలు ఇస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం మార్కెట్లో చాలామంది డాక్టర్లు సొంత నర్సింగ్‌హోమ్‌లు, క్లినిక్‌లు నడుపుతున్నారు. పనిలో పనిగా వాటికి అనుబంధంగా సొంత మెడికల్ షాపులు నిర్వహిస్తున్నారు. తమ బంధువులనో, స్నేహితులనో లేక కులస్తులనో భాగస్వాములుగా చేర్చుకొని మెడికల్ దందా సాగిస్తున్నారు. కంపెనీల ఆయా ఔషధాలపై 50 నుంచి 70 శాతం వరకు లాభాలు ప్రకటిస్తున్నాయని సమాచారం. వైద్యులకే అధిక వాటాలు ఇస్తున్న ఔషధ కంపెనీలు సామాన్యులను దోచుకునే పనిలో పడ్డాయి. వైద్యులు రాసే మందులు బయట మెడికల్ షాపుల్లో పెద్దగా దొరకవు. ప్రిస్క్రిప్షన్ రాసిన వైద్యుల దవాఖానాల మెడికల్ షాపుల్లోనే లభ్యమవుతాయనేది జగమెరిగిన సత్యం. పట్టపగలే బహిరంగ మార్కెట్లో ఈ దోపిడీ దందా జరుగుతున్నా ఎవరూ ప్రశ్నించలేని పరిస్థితి. డాక్టర్ సూచనల మేరకే పేషంట్లు కూడా అదే మెడికల్ షాపుల్లో మందులు కొంటున్నారు. ఒకవేళ బయట మెడికల్‌షాపుల్లో డాక్టర్ సూచించిన ప్రకారం కాకుండా ఒకే ఫార్ములా మందులు ఇచ్చినా పేషంట్లు ఒప్పుకోవడం లేదని తెలుస్తున్నది. రోగుల బలహీనతలను ఆసరగా తీసుకున్న కంపెనీలు ఔషధాల ధరలను ఎడా పెడా పెంచేస్తున్నాయి. అక్కడక్కడ కొన్ని మెడికల్ షాపుల్లో వినియోగదారులకు నజరానాలు ఇస్తున్నాయి కూడా. రెగ్యులర్ పేషంట్లకు 5 నుంచి 10 శాతం వరకు డిస్కౌంట్ ఇస్తున్నారు. కంపెనీల నుంచి మాత్రం భారీగా పర్సెంటేజీలు తీసుకుంటున్నారు. ఫార్మా కంపెనీల్లో తయారు చేసే మందులను మరోచోట ప్యాకింగ్ చేస్తారు. అక్కడి నుంచి వాటిని స్టాంపింగ్ కోసం మరోచోటకు తరలిస్తారు. స్టాంపింగ్ చేసేటపుడే ధరలను పెంచుతూ ముద్రిస్తున్నారని తెలిసింది. ఏదేమైనా తరచూ పెరుగుతున్న ఔషధాల ధరలు పేద రోగులకు భారంగా మారుతోంది. అసలు ఈ మందుల నాణ్యతను కూడా పరిశీలించే నాథుడే కరువైనారు.

గతంలో మెడికల్ షాపులపై అధికారులు దాడులు నిర్వహించారు. ఇప్పుడా పరిస్థితి ఎక్కడా కనిపించడం లేదు. దర్జాగా సాగుతున్న మెడికల్ అక్రమ దందాపై ఉక్కుపాదం మోపి పేద రోగులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అంటున్నారు.

వినాయక చవితికి ముస్తాబైన మండపాలు..

- నేడు కొలువుదీరనున్న గణనాథులు
- ఎటు చూసినా భారీ వినాయక విగ్రహాలు

తాండూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త : వికారాబాద్ జిల్లా తాండూరులో వినాయక చవితి వేడుకలకు మండపాలు ముస్తాబైతున్నాయి. వినాయక చతుర్థి సందర్భంగా నేడు గణనాథులు కొలువుదీరనున్నారు. పట్టణంలో ఎటు చూసినా భారీ వినాయక విగ్రహాల ఏర్పాటుకు నిర్వాహకులు మొగ్గు చూపుతున్నారు. పట్టణంలో సుమారు 250కి పైగా వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయనున్నట్లు ఉత్సవ సమితి సభ్యులు అంచనా వేస్తున్నారు. పట్టణంలో ఐదు రోజుల పాటు పూజలందుకోనున్న గణనాథులకు మండపాల నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేశారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఈ ఏడాది యువకులు కొత్త ట్రెండ్‌ను ఫాలో అవుతున్నారు. వినాయక చవితి రోజు వినాయక విగ్రహాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాల్లో ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఐదు రోజుల పాటు పూజలందుకున్న గణనాథులను ఐదోరోజు భారీ ఊరెగింపుతో నిమజ్జనానికి తరలిస్తారు. కానీ ఈ ఏడాది యువకులు వినాయకులను మండపాలు ఏర్పాటు చేయకముందే వినాయక ఆగమణం పేరుతో కొన్నిచోట్ల ముందుగానే వినాయక విగ్రహాలను తీసుకువచ్చిన రోజు పూజలు నిర్వహిస్తూ భారీ ఎత్తున స్వాగత కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఇందుకోసం ప్రత్యేకంగా ఆహ్వాన పత్రికలను కూడ ఏర్పాటు చేశారు. ఐదు రోజుల పాటు కొలవుదీరనున్న గణనాథుల మండ పాల వద్ద ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మున్సిపల్ ఆధ్వర్యంలో పారి శుధ్య కార్యక్రమాలు, వీదిలైట్ల ఏర్పాట్లు చేశారు. మరోవైపు పోలీసు శాఖ ఆధ్వర్యంలో తాండూరు డిఎస్పీ బాలకృష్ణరెడ్డి నేతృత్వంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా మందస్తుగానే భద్రత ఏర్పాట్లుపై నిమజ్జమయ్యారు. పట్టణంలో ఏర్పాటు చేయనున్న వినాయక మండపాల నిర్వాకులు ఆన్‌లైన్ ద్వార ముందస్తు అనుమతులు తీసుకున్నారు. వినాయక చతుర్థి సందర్భంగా పట్టణంలోని ప్రధాన రోడ్లు కిక్కిరిసిపోయాయి.

తహసీల్దార్ కార్యాలయంలో కూలిన పైకప్పు

-తృటిలో తప్పిన పెను ప్రమాదం -భయాందోళనలో అధికారులు

మేడ్చల్ తహసీల్దార్ కార్యాలయం

మేడ్చల్ తహసీల్దార్ కార్యాలయంలోని వెనుక భాగంలో కూలిన పై కప్పు

మేడ్చల్, ఆగస్టు 26. ప్రభాతవార్త :

మేడ్చల్ తాహసీల్దార్ కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం పెను ప్రమాదం తృటిలో తప్పింది. కార్యాలయంలోని పాత భవనం పైకప్పు ఒక్కసారిగా కూలిపోవడంతో అక్కడున్న ఉద్యోగులు, పనుల మీద వచ్చిన ప్రజలు భయాందోళనకు గురయ్యారు. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు.గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగానే భవనం పైకప్పు కూలిపోయిందని అధికారులు భావిస్తున్నారు. కార్యాలయానికి చెందిన పాత భవనం శిథిలావస్థకు చేరినప్పటికీ, గతంలో కేవలం పైపై మెరుగులతో సరిపెట్టారని, ప్రమాదం ఉందని పలువురు సిబ్బంది భయపడుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ప్రధాన అధికారులు చాంబర్ల వద్దే ప్రమాదం..

ఈ ఘటన జరిగిన సమయంలో డిప్యూటీ తాహసీల్దార్ (సూపరింటెండెంట్) చాంబర్, సీనియర్ అసిస్టెంట్ చాంబర్లతో పాటు పలువురు ఉద్యోగులు వెనుక భాగంలో తమ పనులు చేసుకుంటున్నారు. సాధారణంగా కార్యాలయానికి రోజూ అనేక మంది ప్రజలు తమ సమస్యలు, పనుల కోసం వస్తుంటారు. సోమవారం కూడా చాలా మంది ప్రజలు హాజరయ్యారు. సరిగ్గా డిప్యూటీ తాసిల్దార్ గది ముందే పైకప్పు కూలిపోవడంతో అంతా అవాక్కయ్యారు. ఒక్కసారిగా భారీ శబ్దం రావడంతో భయాందోళనకు గురయ్యారు .ప్రమాదం జరిగిన తీరును బట్టి, ఒకవేళ పైకప్పు కూలిన సమయంలో ఎవరైనా దాని కింద ఉండి ఉంటే పెను ప్రమాదం సంభవించేదని స్థానికులు, ఉద్యోగులు అభిప్రాయపడుతున్నారు.

పాత తాసీల్దార్ కార్యాలయం కూలిపోవడంతో ఆందోళన

నూతన భవనానికి తరలించాలని డిమాండ్

నిజాం కాలం నాటి పురాతన భవనంలో కొనసాగుతున్న మేడ్చల్ తాహసీల్దార్ కార్యాలయం పైకప్పు కూలిపోవడంతో అక్కడి సిబ్బందితో పాటు ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇటీవలి భారీ వర్షాలు, పాత చెట్టు కొమ్మలు పడటం వల్ల ఈ ప్రమాదం సంభవించింది. కార్యాలయం శిథిలావస్థకు చేరిన నేపథ్యంలో, దానిని వెంటనే నూతనంగా నిర్మించిన మండల పరిషత్ భవనానికి మార్చాలని ప్రజలు, స్థానిక నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

చరిత్రలో మేడ్చల్ కార్యాలయం.....

మేడ్చల్ ఒకప్పుడు నిజాం కాలంలో ఒక పెద్ద ప్రాంతానికి తాలుకాగా ఉండేది. అప్పట్లో మేడ్చల్‌తో పాటు షామీర్‌పేట్, కీసర, కుత్బుల్లాపూర్, ఘట్‌కేసర్ వంటి మండలాలతో పాటు మెదక్, సికింద్రాబాద్ ప్రాంతాలకు కూడా ఈ కార్యాలయం కేంద్రంగా ఉండేది. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం కూడా ఇదే ప్రాంగణంలో కొనసాగేది. కాలక్రమేనా ప్రాంతాలు అభివృద్ధి చెంది కొత్త మండలాలు ఏర్పడటంతో, మేడ్చల్ తప్పా మిగతా మండలాలకు నూతనంగా అక్కడి ప్రాంతాల్లో కార్యాలయాలు ఏర్పడ్డాయి. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం కూడా జాతీయ రహదారి పక్కకు ఓ అద్దె భవణంలోకి మార్చబడింది.

శిథిలావస్థలో ఉన్న భవనం.....

తాహసీల్దార్ కార్యాలయం పాతది కావడంతో, లోపలి భాగంలో కొన్ని మార్పులు, చేర్పులు చేసినప్పటికీ, పైకప్పు మాత్రం అలాగే ఉండిపోయింది. ముఖ్యంగా, భవనం వెనుక భాగం పూర్తిగా శిథిలావస్థకు చేరింది. ఇటీవల కురిసిన వర్షాలకు ఈ పైకప్పు మరింత బలహీనపడి, పక్కనున్న చెట్టు కొమ్మ పడటంతో ఒక్కసారిగా కూలిపోయింది. తృటిలో పెను ప్రమాదం తప్పడంతో, కార్యాలయ సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మండల పరిషత్ భవనానికి మార్చాలని డిమాండ్.

మేడ్చల్ ఉమ్మడి మండల ప్రాంతం మున్సిపాలిటీగా మారిపోవడంతో కొత్తగా నిర్మించిన మండల పరిషత్ కార్యాలయ భవనం వినియోగంలో లేకుండా ఖాలీగా ఉన్నంది. దీనిని తాహసీల్దార్ కార్యాలయానికి అనువుగా మార్చాలని ఇప్పటికే పలువురు అధికారులు, ప్రజలు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత పరిస్థితులలో తహసీల్దార్ కార్యాలయం ఏ నిమిషంలోనైనా ప్రమాదం జరగవచ్చని భావిస్తున్న నేపథ్యంలో, అధికారులు వెంటనే స్పందించి తాహసీల్దార్ కార్యాలయాన్ని మండల పరిషత్ భవనానికి తరలించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఈ చర్య భవిష్యత్తులో జరిగే ప్రమాదాలను నివారించడమే కాకుండా, ప్రజలకు సురక్షితమైన వాతావరణంలో సేవలు అందుబాటులోకి వస్తాయని భావిస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

మట్టి వినాయక విగ్రహాలను పూజించండి : కలెక్టర్ మనుచౌదరి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 26, ప్రభాతవార్త

మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని, విఘ్నాలు, సమస్యలు తొలగించి సకల శ్రేయస్సులు చేకూర్చాలని వినాయకున్ని కోరుతూ జిల్లా ప్రజలకు వినాయక చవితి పండుగ శుభాకాంక్షలను మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి తెలిపారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ తన ఛాంబర్‌లో మట్టి వినాయకుల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆ తరువాత కలెక్టరేట్ ప్రాంగణంలో మట్టి వినాయకులను కలెక్టరేట్ ఉద్యోగులకు, ప్రజలకు జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన విగ్రహాల వల్ల జలవనరులు కాలుష్యం అవుతాయని, ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడుకోవాలన్నారు. తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రాంతీయ కార్యాలయం మేడ్చల్ జిల్లా వారి ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పోస్టర్‌ను ఆవిష్కరించటం జరిగింది. మట్టి వినాయకుల ప్రతిమలను కలెక్టరేర్ సిబ్బందికి, ప్రజలకు కలెక్టర్ మనుచౌదరి, జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, కలెక్టరేట్ ఎఒ రాంమోహన్, సహాయక శాస్త్రవేత్త జి.లింగయ్య, ప్రాజెక్టు అనలిస్ట్ డి.రాకేశ్ లు, పలువురు జిల్లా అధికారులు వినోద్‌కుమార్, మరి కొందరు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఛాంబర్‌లో మట్టి వినాయకుల పోస్టర్‌ను ఆవిష్కరించిన దృశ్యం

మాకు న్యాయం జరగాలి.!

ఓల్డ్ పిట్టి పరిశ్రమ గేటు ముందు కాంటాక్ట్ కార్మికుల ఆందోళన

నందిగామ ఆగస్టు 26 ప్రభాతవార్త

నందిగామ మండల కేంద్రంలోని ఓల్డ్ పిట్టి లామినేషన్ పరిశ్రమ గేటు ముందు మంగళవారం కాంట్రాక్టర్ కార్మికులు ఆందోళన చేపట్టారు.కార్మికులకు ఈఎస్ఐ, ఈపీఎఫ్ సౌకర్యం లేదని, 12 గంటలు పని చేయించుకుని ఇవ్వాల్సిన జీతభత్యాలో కోత విధిస్తున్నారని కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులకు సంఘీభావం తెలుపుతూ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బీస సాయిబాబ మాట్లాడుతూ పారిశ్రామిక పనిచేస్తున్న కాంట్రాక్టర్లు యాజమాన్యులతో కొమ్ముకై కార్మికుల శ్రేయస్సును, వారి సంక్షేమాన్ని కాల రాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పనిచేసే కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించకపోవడం దారుణం అన్నారు. కార్మికులకు న్యాయం జరిగే వరకు వారికి వెన్నంటే ఉంటామని ధైర్యం చెప్పారు. కార్మికులు చేస్తున్న ఆందోళన పై పరిశ్రమ హెచ్ఆర్ మేనేజర్ రఘును వివరణ కోరగా మాకేం తెలియదని, అంత కాంట్రాక్టర్లు చూసుకుంటారని చెప్పారు. అంతకుముందు స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు కార్మికులు నిరసన తెలిపారు. కార్మికులకు మద్దతు తెలిపిన వారిలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు అశోక్ ఉన్నారు.

నందిగామలో పెట్టి పరిశ్రమ ముందు ఆందోళన చేస్తున్న కార్మికులు.

ఉపాధ్యాయులు కావాలంటూ విద్యార్థుల ధర్నా

జిల్లేడు చౌదరిగూడెం, ఆగస్టు, 26, (ప్రభాతవార్త):

తమ పాఠశాలకు సరిపడ ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేస్తు విద్యార్థులతో పాటు గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు మండలంలోని లాల్‌పహాడ్ చౌరస్తాలో మంగళవారం ధర్నా చేపట్టారు. జిల్లెడు చౌదరిగూడ మండలంలోని తుమ్మలపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో దాదాపు వంద విద్యార్థులు విద్యా బోధన చేస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. విద్యార్థులకు విద్యా బోధన చేసేందుకు ఆరు మంది ఉపాధ్యాయులు అవసరం ఉండగా కేవలం నలుగురు ఉపాధ్యాయులు మాత్రమె ప్రస్తుతం ఉన్నట్లు వారు తెలిపారు. దీంతో విద్యార్థులకు సరైన విద్యా అందడం లేదని వారు వాపోయారు. సంబంధిత అధికారులు స్పందించి తమ పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించాలని వారు డిమాండ్ చేశారు. ధర్నా స్థలానికి చేరుకున్న ఎంఈఓ కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తుమ్మలపల్లి పాఠశాల సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో బంగారు రాములు, బంగారు అంజయ్య, గొల్ల బాలయ్య, హర్షద్, శ్రీధర్, పాపయ్య, మధు. ప్రశాంత్, లాయేక్‌ఖాన్, శ్రీను. భాను, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న విద్యార్థులు, గ్రామస్తులు

పురుగుల మందు నీటిని తాగి 15 మేకలు మృతి

ఎన్నారం గ్రామంలో పురుగుల మందు నీటిని తాగి మృతి చెందిన మేకలు

కోట్‌పల్లి, ఆగస్టు 26, ప్రభాతవార్త; పురుగుల మందు సంపులో కలిపి నిర్లక్ష్యంగా వ్యవరించడంతో 15, మేకలు పురుగుల మందు నీటిని తాగు మృతి చెందిన సంఘటన కోట్‌పల్లి పోలీసు స్టేషన్ పరిధిలో సోమవారం నాడు చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని ఎన్నారం గ్రామానికి చెందిన తలారి అశోక్ 15, మేకలు మేపుకొని వెల్చాల్ రాసయ్య పోల్లంలో ఉన్న సంపు దగ్గరకు వెళ్ళి మేకలకు సంపులో నీటిని తాపడంతో 15,మేకలు మృతి చెందాయని పోలీసులకు పిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శైలజ పేర్కొన్నారు,

చెరువులో మునిగి వ్యక్తి మృతి

పరిగి ఆగష్టు 26 ప్రభాతవార్త

తామర పువ్వుల కోసం చెరువులో దిగి , దురదృష్టవశాత్తు ఓ వ్యక్తి మృతి చెందారు.. వివరాల్లోకి వెళితే దోమ మండలం ఉధన్రావుపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మాదిగ బాలయ్య, పి. కృష్ణయ్య లు కలిసి వినాయక చవితి పండుగ సందర్భంగా తామర పువ్వులు కోసి వాటిని హైదరాబాద్ తీసుకెళ్లి మార్కెట్లో అమ్ముకుందామని, మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో మిట్ట కోడూర్ చెరువు దిగారు. ప్రమాదవశాత్తు తామర తీగలు మాదిగ బాలయ్య కాళ్లకు చుట్టుకుని, నీటిలో మునిగి ఊపిరి ఆడక చనిపోయినాడని , గమనించిన కృష్ణయ్య సెల్ ఫోన్ ద్వారా బాలయ్య కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా బాలయ్య భార్య భాగమ్మ, కొడుకులు మిట్ట కోడూరు చెరువు దగ్గరకు చేరుకొని, గ్రామస్తుల సహాయంతో బాలయ్య ఆచూకీ గురించి వెతకగా మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో బాలయ్య మృతదేహం చెరువులో దొరికింది. సంఘటన ప్రమాదవశాత్తు జరిగిందని ఫిర్యాదురాలు బాగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనున్నట్టు పరిగి ఎస్సై మోహనకృష్ణ తెలిపారు.

నిబంధనలు పాటిస్తూ శాంతియుతంగా ఉత్సవాలు జరుపుకోవాలి

పరిగి డిఎస్పి శ్రీనివాస్

పరిగి ఆగష్టు 26 ప్రభాతవార్త : వినాయక చవితి పండుగ సంధర్భంగా నిర్వహించుకునే గణేష్ ఉత్సవాలలో పోలీస్ నిబంధనలను పాటిస్తూ శాంతియుతంగా ఉత్సవాలు జరుపుకోవాలని డి.ఎస్.పి శ్రీనివాస్ తెలిపారు. గురువారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పరిగి పట్టణం లక్ష్మీ శ్రీనివాస్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన పీస్ కమిటీ సమావేశంలో పరిగి ఎస్సై మోహనకృష్ణ ,పరిగి డిఎస్పి శ్రీనివాస్ పాల్గొని పలు సూచనలు చేశారు.. మండప నిర్వాహకులు ఫైర్, కరెంట్ విషయంలో జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ప్రతి మండపంలో సీసీ కెమెరాలు అమర్చాలని, ఇతర మతస్తులకు ఇబ్బంది కలగకుండా ఉత్సవాలు జరుపుకోవాలని సూచించారు.పోలీసు శాఖ కేటాయించిన గణేష్ రిజిస్ట్రేషన్ లింక్ తప్పనిసరిగా మండప నిర్వాణ కమిటీ సభ్యులు నమోదు చేసుకోవాలని తెలిపారు. డీజే లకు అనుమతి లేదని, అన్ని శాఖల వారికి సహకరిస్తూ, నిమర్జన ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని మండపాల నిర్వాహకులకు తెలిపారు..పలు శాఖల అధికారులు, మండపన నిర్వాహకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మట్టి వినాయకుని తయారీపై అవగాహన

వినాయకుని తయారిపై అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

దోమ.ఆగష్టు 26 ప్రభాతవార్త.

యంగ్ అండ్ ఎకో క్లబ్ ప్రాథమిక పాఠశాల తిమ్మయిపల్లి నందు విద్యార్థుల చే మట్టి వినాయకుల విగ్రాహాల తయారీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగావిద్యార్థులకు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి వివరించారు. మట్టి విగ్రహాల వల్ల పర్యావరణానికి ఎలాంటి నష్టము లేదని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులకు చిన్నప్పటినుండి పర్యావరణ పట్ల అవగాహన కలిగి ఉండాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సిములు విద్యార్థులకు తెలిపారు.. ఈ సందర్భంగా గ్రామంలో మట్టి విగ్రాహాలను వాడుదాం పర్యావరణం కాపాడుదాం అంటూ విద్యార్థులు,పాఠశాల ఉపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి,ప్రధానోపాధ్యాయు నర్సింలు ర్యాలీ నిర్వహించారు.

పాడైన రోడ్లను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

రోడ్లను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

దోమ.ఆగష్టు 26 ప్రభాతవార్త.

మండల పరిదిలోని రాకొండతాండాలో వర్షం దాటికి రొడ్డు ప్రమాదకరంగా మారి గొయ్యి ఏర్పడింది. దింతో తాండా వాహన దారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయంపైతాండా వాసులు కాంగ్రెస్ నాయకులు కలిసి మండల కాంగ్రెస్పార్టీ సినియర్ నాయకులు రాఘవేందర్‌రెడ్డిదృష్టి తీసుకువెళ్ళారు. ఈ విషయంపై మంగళవారం నాడు తాండాకు వచ్చె రోడ్డును పరిశీలించారు. వర్గి ఎమ్మెల్యేరాంమోహన్‌రెడ్డితో చర్చించి అదికారులతో రోడ్డును అంచనావేసి బాగు చేయిస్తానని లేదా నాస్వంత ఖర్చులతో రోడ్డును బాగు చేయిస్తానని తాండా ప్రజలకు హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాకొండ మాజి సర్పంచ్‌చాపల వెంకటయ్య, లక్ష్మయ్య, మాజి ఉపసర్పంచ్ కొత్త జంగయ్య, బాబ్యనాయక్, నారాయణ, చాపల శ్రీనివాస్, వెంకట్‌రాంరెడ్డి, మజ్జిగరాజు, కొత్తఅంజయ్య, రాంచంద్రయ్య, గోవింద్ నాయక్, పాండనాయక్, గుగ్గిళ్ళనర్సిములుపాల్గొన్నారు.

వినాయక నిమజ్జనానికి చెరువు వద్ద ఏర్పాట్లు చేయాలి

. ఎదులాబాద్ లక్ష్మీనారాయణచెరువు వద్ద నూచనలు చేస్తున్న మల్కాజ్‌గిరి డీసీపీ పద్మజా

ఘట్‌కేసర్, ఆగష్టు 26, ప్రభాతవార్త:

ఈనెల 29 నుంచి మొదలయ్యే వినాయక నిమజ్జనానికి తగిన ఏర్పాట్లు చేసి బందోబస్తు సమకూర్చాలని మల్కాజ్‌గిరి డిసిపి పద్మజారెడ్డి సూచించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లోని లక్ష్మీనారాయణచెరువు (మినిట్యాంక్ బండ్)ను ఆమె సందర్శించారు. పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్, ఇరిగేషన్ శాఖల అధికారులు, సిబ్బందితో కలిసి ఆమె చెరువును పరిశీలించి నిమజ్జన ఏర్పాట్లపై చర్చించారు. ఈనెల 29 నుంచి చెరువులో గణేశ్ విగ్రహాలను నిమజ్జనం చేయనుండటంతో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆమె సూచించారు. చెరువుకట్టపై ఏర్పాటు చేయనున్న బారికేడ్లు, విద్యుత్‌లైట్లు, క్రేన్ సౌకర్యం, పారిశుద్ధ్య చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ స్థలం, పోలీసు బందోబస్తుపై డిసిపి అధికారులకు పలు సూచనలు చేశారు. మల్కాజ్‌గిరి అదనపు డిసిపి వెంకటరమణ, ఏసీపీ చక్రపాణి, ఘట్‌కేసర్, పోచారం ఐటీసీ ఇన్‌స్పెక్టర్లు ఎం.బాలస్వామి, బి.రాజువర్మ, ఎస్ఐ బి.ప్రభాకర్‌రెడ్డి, నాయబ్ తహశీల్దార్ రాజేందర్, గిర్దావర్ కావ్య, విద్యుత్ ఏడిఈ విజయ్‌కుమార్‌రెడ్డి, ఏఈ యశ్వంత్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి కందుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వినాయకచవితి కొనుగోళ్లతో మార్కెట్ రద్దీ

-ఊపందుకున్న గణేశ్ ప్రతిమల విక్రయాలు

ఘట్‌కేసర్‌లో వినాయక విగ్రహాలు, పూజాసామాగ్రీ అమ్మకాలు

ఘట్‌కేసర్, ఆగష్టు 26, ప్రభాతవార్త:

వినాయకచవితి సందర్భంగా కొనుగోళ్లతో మార్కెట్ రద్దీగా మారింది. ఘట్‌కేసర్ పట్టణంలో కొనుగోలుదారులతో దుకాణాలు కిటకిటలాడుతున్నాయి. బుధవారం వినాయకచతుర్థి కావడంతో ప్రజలు పండుగకు అవసరమైన సామాగ్రీ కొనుగోలు చేస్తున్నారు. వినాయక విగ్రహాలు, పూలు, పండ్లు, ఇతర పూజాసామాగ్రీ, దీపంతలు, పూజకు వినియోగించే ఆకుపత్రి, అలంకరణ వస్తువులు, అరటి, మామిడి ఆకులు, కొబ్బరికాయలు, లడ్డూల విక్రయాలు జోరుగా జరుగుతున్నాయి. పట్టణంలో రహదారికి ఇరువైపులా పెద్ద సంఖ్యలో దుకాణాలు వెలిశాయి. ప్రకృతి సిద్ధంగా లభించిన వివిధ రకాల ఆకులు, కాయలు, మొక్కలను కొందరు సేకరించి వంద నుంచి రూ.150లకు అమ్ముతున్నారు. పట్టణంలో రోడ్డుపై వాహనాలు పార్కింగ్ చేస్తుండటంతో ట్రాఫిక్‌కు అంతరాయం కల్గుతున్నది. ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

మట్టి గణపతులను తయారీ చేసిన విద్యార్థులు

అత్తాపూర్ ఆగస్టు26, ప్రభాతవార్త :

ప్రతి ఒక్కరూ మట్టి గణపతిలనే పూజించి పర్యావరణ పరీక్షణ సహకరించాలని ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణ మదగని పేర్కొన్నారు. మైలార్‌దేవ్ పల్లి హరిజన వాడ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణ మదగని, ఉపాధ్యాయురాలు రాధారాణి ప్రోత్సాహం తో మట్టి గణపతులను తయారు చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మట్టి గణపతులను చూసి ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులకు చదువుతో పాటుగా ఇలాంటి సృజనాత్మకతను ప్రోత్సాహం అందిస్తున్నందుకు ఉపాధ్యాయులను అభినందించారు.

పుల్‌కల్‌లో అధిక ధరలకు యూరియా అమ్మకాలు

-ఎరువుల దుకాణం ముట్టడి
-అరగంటలోపే బస్తాలు ఖాళీ

చౌటకూరులో డిసిఎంఎస్ వద్ద యూరియా కోసం క్యూకట్టిన రైతులు

పుల్‌కల్, ఆగస్టు 26, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన పుల్‌కల్‌లో యూరియా బస్తాలను అధిక ధరలకు అమ్ముతున్నారంటూ రైతులు మంగళవారం ఆందోళనకు దిగారు. పుల్‌కల్‌లోని సాయిరాం ఫర్టిలైజర్ దుకాణానికి 5వందల యూరియా బస్తాల లోడు వచ్చింది. యూరియా వచ్చిన విషయం తెలుసుకున్న రైతులు పెద్ద సంఖ్యలో దుకాణం వద్దకు చేరుకుని యూరియాబస్తా 266.50 రూపాయలకు విక్రయించాల్సి ఉండగా రైతుల నుంచి 3వందలనుంచి 310రూపాయలను ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్నారు.

రైతుల నుంచి అధికంగా డబ్బులు వసూలు చేయడంతోపాటు గంటగుళికలు తీసుకుం టేనే యూరియా బస్తాలు అందచేస్తామంటూ దుకాణ యజమాని కొర్రి విధిస్తుండటంతో రైతులు ఆగ్రహం, అసహనం వ్యక్తం చేస్తున్నారు. 310 రూపాయలు తీసుకోవడం ఏమిటని ప్రశ్నించిన రైతులకు ఇష్టం ఉంటే తీసుకోండి కష్టమైతే వెళ్లిపోండి అని దురుసుగావ్యవహరిస్తున్నారని రైతులు దుయ్యబడుతున్నారు.

రోడ్డుప బైఠాయించిన రైతులు...

అధిక ధరలకు యూరియను విక్రయిస్తున్నారంటూ ఆగ్రహించిన రైతులు సింగూరు-సంగారెడ్డి ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసనకు దిగారు. ఇదిలా ఉండగా మండల కేంద్రమైన చౌటకూరుతో పాటు గంగోజిపేట గ్రామాల్లోని డిసిఎంఎస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువుల దుకాణాలకు 660 బస్తాలతో యూరియా లోడ్ వచ్చిందని తెలుసుకున్న రైతులు దుకాణానికి బారులు తీరారు. ఉదయం నుంచే రైతులు క్యూలైన్‌లో వేచి ఉన్నారు. యూరియా బస్తాల లోడు లారీ ఇలా వచ్చిందో లేదో అలా ఖాళీ అయిపోయింది. రైతులు దుకాణాల వద్దకు తెల్లవారుఝాము నుంచే క్యూలైన్‌లో నిలబడటం, చెప్పులు, ఆధార్‌కార్డులను, పట్టాదారు పాసుపుస్తకాల జిరాక్సు పత్రాలను క్యూలైన్‌లో ఉంచి నిరీక్షిస్తున్నారు. దుకాణం తెరిచిన అరగంటలోనే వచ్చిన యూరియా బస్తాలు ఖాళీ అవుతున్నాయి.

చిన్నారులచే మట్టి వినాయకుల తయారీ

-గ్రామాల్లో భక్తులకు పంపిణీ

చౌటకూరులో మట్టి వినాయకులను తయారు చేస్తున్న చిన్నారులు

చౌటకూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన చౌటకూరులోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో విద్యను అందుకుంటున్న విద్యార్థులచే పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనురాధ మట్టి వినాయకులను తయారు చేయించారు. విద్యార్థులు తయారు చేసిన మట్టివినాయకులను విద్యార్థులు తమతమ గ్రామాల్లో ప్రజలకు అందచేసేలా చర్యలు తీసుకున్నారు. పాఠశాల విద్యార్థులచే ప్రధానోపాధ్యాయురాలు అనురాధ మట్టిగణపతులను తయారుచేయించడం అభినందనీయమని పోషకులు కొనియాడారు.

విశ్వకర్మలచే మట్టి గణపతుల పంపిణీ...

మండల కేంద్రమైన చౌటకరులో మంగళవారం వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని విశ్వకర్మలు మట్టిగణపతులను పంపిణీ చేశారు. పర్యావరణహితంగా పండుగలను జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. 50మట్టిగణపతులను గ్రామంలో పంపిణీ చేశారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారుచేసిన వినాయకులను చెరువుల్లో నిమజ్జనం చేసుకుంటే నీరు కలుషితం అవుతుందని గుర్తుచేశారు. ప్రతి ఒక్కరు మట్టిగణపతిని పూజించాలని సూచించారు.

తెల్లాపూర్ మున్సిపల్‌లో 60లక్షలతో అభివృద్ధి పనులు

-పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

రామచంద్రాపురం, ఆగస్టు 26, ప్రభాతవార్త:

తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఆయాకాలనీలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తూ వస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని 6వవార్డు సాయిబాబానగర్ కాలనీలో, కొల్లూరులో 60లక్షల రూపాయల అంచనావ్యయంతో నిర్మించే యుజిడి, సిసి రోడ్లు, బిటి రోడ్డు నిర్మాణానికి మంగళవారం ఎమ్మెల్యే భూమిపూజా కార్యక్రమాలు నిర్వహించి పనులనిర్మాణానికి శ్రీకారంచుట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ రాములుగౌడ్, వెలిమల సొసైటీ చైర్మన్ బుచ్చిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు శ్రీకాంత్‌రెడ్డి, నాగరాజు, రవీందర్‌రెడ్డి, కొమరయ్య, శ్రీశైలం, మల్లారెడ్డి, శ్రీపాల్‌రెడ్డి, కొల్లూరు మాజీ సర్పంచ్ యాదయ్య, మాజీ ఎంపిటిసి సభ్యులు నరసింహ, మున్సిపల్ కమిషనర్ అజయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజగోపురంలోనే దుర్గమ్మ పూజలు...

పాపన్నపేట, ఆగస్టు 26, ప్రభాతవార్త:

ఏడుపాయల వనదుర్గాభవానీమాత పూజలు మంగళవారంకూడా రాజగోపురంలోనే కొనసాగాయి. 13రోజులుగా మంజీరాప్రవాహం కొనసాగుతుండటంతో, గర్భగుడి తెరుచుకోలేదు. ఘనపురం ఆనకట్ట పైనుండి 4220 క్యూసెక్కుల ప్రవాహం కొనసాగుతోంది. నదివైపు ఎవరు వెళ్లకుండా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు.

గణేష్ నిమజ్జనానికి చెరువులను పరిశీలిస్తున్న సిఐ

గణేష్ నిమజ్జనానికి చెరువులను పరిశీలిస్తున్న సిఐ శ్రీనివాస్‌రెడ్డి

మనూర్, ఆగస్టు 26, ప్రభాతవార్త:

వినాయకనిమజ్జనాలకు మండలపరిధిలోని కమలాపూర్ చెరువు పరిసరాలను నారాయణఖేడ్ సిఐ శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ నెల 27వ తారీఖు నుంచి వినాయక నవరాత్రి ఉత్సవాలు (వినాయకచవితి) ప్రారంభం అవుతున్నందున భక్తులు ప్రశాంతంగా పండగలను జరుపుకోవాలన్నారు. నిమజ్జనంచేసే సమయంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు చెరువులను, చెరువుపరిసరాలను పరిశీలించామన్నారు. కమలాపూర్ చెరువుకు మండలపరిధిలోని ఆయాగ్రామాలనుంచి భక్తులు విఘ్నేశ్వరులను నిమజ్జనానికి తీసుకువస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు చరణ్‌రెడ్డి, కోటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్‌లు ఉన్నారు.

నానో ఎరువులతో సేద్యం సులభం

-జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్

రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లావ్యవసాయ అధికారి శివప్రసాద్

చౌటకూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త:

నానో ఎరువుల వినియోగంతో వ్యవసాయం మరింత సులభతరం అవుతుందని జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ అన్నారు. వ్యవసాయశాఖ ఇఫ్కో, కోరమండల్ సంయుక్తంగా మంగళవారం మండల కేంద్రమైన చౌటకూరులో నానోయూరియా ప్లస్, డిఏపిపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు శివప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. కాంప్లెక్స్ ఎరువుల వినియోగంతో చౌడు పెరుగుతోందన్నారు. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన నానో ఎరువులను వినిగించడంతో పంట దిగుబడులు పెరుగుతాయన్నారు. సంప్రదాయ ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవాల్సిన అవసరం ఉందని, నానోయూరియా, డిఏపిలో పలు ప్రయోజనాలు ఉన్నాయన్నారు. అవసరానికిమించి రైతులు కాంప్లెక్స్ ఎరువులను వినియోగిస్తుండటంతో యూరియా కొరత తీవ్రమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు, యువకులు సంఘాలుగా ఏర్పడి డ్రోన్‌లను కొనుగోలు చేసుకోవాలని సూచించారు. నమోదీదీ పథకం కింద డ్రోన్‌లను సబ్సిడీపై అందచేసే అవకాశాలు ఉన్నాయన్నారు. ముందస్తుగా డ్వాక్రాసంఘాలకు డ్రోన్‌లను అందచేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. డ్రోన్‌లు అందుబాటులో ఉంటే వరి, ఇతర పంటలకు నానో ఎరువులతో పిచికారీ చేస్తామని రైతులు పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్‌లో డిఏపి, యూరియా బస్తాలను అందుబాటులో ఉంచలేరని రైతులు మల్లికార్జున్‌గౌడ్, కొల్కూరి మొగులయ్యలు డిఎఓ శివప్రసాద్ దృష్టికి తీసుకుపోయారు. ఈసందర్భంగా రైతులు డ్రోన్ పిచికారీని ప్రత్యక్షంగా తిలకించారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ టెక్నికల్ ఎడి శ్రీదేవి, జోగిపేట ఎడిఎ రమాదేవి, ఉద్యానశాఖ అధికారి స్వప్న, ఎఓలు చైతన్య, ప్రవీణ్, ఎఈఓలు దత్తురాజ్, ఇఫ్కో మేనేజర్ చంద్రన్న, కోరమండల్ మేనేజర్ సుదర్శన్‌రెడ్డి, శాంసుందర్‌రెడ్డి, ఇంద్రసేన్, గౌని కిరణ్, డప్పు అశోక్, గౌని కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

వెట్టిచాకిరీ చేయించుకుంటున్న విఫామ్ యజమాన్యం

వినతి పత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

సదాశివపేట, ఆగస్టు 26, ప్రభాతవార్త:

సదాశివపేట మండలం కంబాలపల్లి గ్రామంలో ఉన్న విఫామ్ పరిశ్రమ యజమాన్యం కార్మికులతో వెట్టిచాకిరీ చేయించుకుంటుందని, సరిపడా వేతనాలు ఇవ్వడంలేదని కనీస సౌకర్యాలు అయిన ఈఎస్ఐ, పిఎఫ్ కూడా కార్మికులకు అమలు చేయడం లేదని తక్షణమే ఈఎస్ఐ, పిఎఫ్ అమలు చేయని విఫార్మ్ పరిశ్రమ యజమానియంపై కఠిన చర్యలు తీసుకొని పోలీస్ కేసు నమోదు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి.ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈరోజు ఉదయం కార్మికులు ఈఎస్ఐ, పిఎఫ్ జివో నెంబర్ నాలుగు ప్రకారం వేతనాలు ఇవ్వాలని కంపెనీ గేటు ముందు ఆందోళన నిర్వహించి యజమాని ప్రతినిధులకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా వి.ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ విఫామ్ పరిశ్రమ యజమాన్యం అతికిరాతకంగా కార్మికులపట్ల ప్రవర్తిస్తుంది అన్నారు. చాలీచాలని జీతాలతో కార్మికులతో వెట్టిచాకిరీ చేయించుకుంటుంది అని అన్నారు. మహిళా కార్మికులతో పని చేయించుకుని సరిగా వేతనాలు ఇవ్వడం లేదు అన్నారు. అనేక సంవత్సరాల నుంచి కార్మికులకు పదివేలు 11 వేల రూపాయలు మాత్రమే వేతనాలు ఇస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన జివో నాలుగు ప్రకారం ప్రతినెల కార్మికునికి 23589 రూపాయలు, ప్రతి రోజుకు 907 రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అసలు ఈపరిశ్రమలో ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు లేవు, ఈఎస్ఐ, పిఎఫ్ అమలు చేయకుండా కంపెనీ ఏవిధంగా నడుస్తుందో అధికారులు సమాధానం చెప్పాలని అన్నారు. తక్షణమే విఫామ్ యజమాన్యంపై ఈఎస్ఐ, పిఎఫ్ అధికారులు తనిఖీ నిర్వహించి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకొని కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్‌చేశారు. బాల కార్మికులతో కూడా ఈకంపెనీలో పనిచేయించుకుంటున్నారు. క్యాంటీన్ సౌకర్యం ఉండదు. బోనస్ లేదు. లీవ్లు లేవు అని అన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం కార్మికుల కనీస సౌకర్యాలైన జివో4 ప్రకారం వేతనాలు ఇవ్వాలని ఈఎస్ఐ. పిఎఫ్ వంటి చట్టపరమైన సౌకర్యాలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ఆయన యాజమాన్యాన్ని హెచ్చరించారు.

కార్యక్రమంలో సిఐటియు నాయకులు శ్రీనివాస్, అంజయ్య, మల్లేశం, రమేష్, అనిల్ కంపెనీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి

.మహిళా సంఘాలకు చెక్కులను అందజేసిన సెంట్రల్ బ్యాంకు అధికారుల దృశ్యం

శామీర్‌పేట, ఆగస్టు 26, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశ పెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా కార్పోరేట్ విభాగ్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ సమీపంలోని ఎన్‌పిఆర్ పంక్షణ్‌హాల్‌లో ఆర్‌బిఐ ఏజిఎం రహమాన్, సిబిఐ అలియాబాద్ బ్రాంచ్ మేనేజర్ మాదురిల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాపై స్వయం సహాయక మహిళా సంఘాలకు అవగాహన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రతి గ్రామంలో మహిళలకు అవగాహన కల్పించటం జరుగుతుందన్నారు. ప్రతి కుటుంబంలోని సభ్యులందరు బ్యాంకులో ఖాతాలు తెరిచి వాటిలో పొదుపు చేస్తుండాలని, ప్రతి ఒక్క ఖాతాదారు రీ కేవైసీ చేయించుకోవాలన్నారు. కనీసం 256రూపాయలు బ్యాంకు ఖాతాలో ఉంచాలని, ఆ డబ్బుతో భీమా కూడ వర్తిస్తుందన్నారు. ఎల్‌డిఎం శివప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన, సురక్ష భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన వంటి పథకాలపై మహిళలకువ వివరించారు. అదే విధంగా సైబర్ క్రైమ్ ఇన్స్‌పెక్టర్ రాంరెడ్డి సైబర్ నేరాలపై ఖాతాదారులు మోసపోకుండ ఉండటానికి అవగాహన కల్పించారు. ఆ తరువాత స్వయం సహాయక మహిళా సంఘాలకు 5కోట్ల36లక్షల రూపాయల రుణాల చెక్కును బ్యాంకర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిబిఐ హైదరాబాద్ జోనల్ హెడ్ దారాసింగ్ నాయక్, రీజినల్ హెడ్ దిలీప్‌కుమార్, బన్వర్‌లాల్, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, మార్కెటింగ్ చీఫ్ మేనేజర్ ఉమాజానకి, బ్యాంకర్లు, పాల్గొన్నారు.

విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు

అత్తాపూర్ ఆగస్టు26,ప్రభాతవార్త : స్వచ్ఛ భారత్ ...స్వస్థ భారత్ అనే అంశంపై జాయ్ ఆసుపత్రి యాజమాన్య ఆధ్వర్యంలో అత్తాపూర్‌లో జాయ్ వార్షికోత్సవ ఇంటర్న డ్రాయింగ్ కాంపిటిషన్-2025 పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల నుండి 600మంది విద్యార్థులు పోటిల్లో పాల్గొని అద్భుతమైన చిత్రాలను గీసి అందరనీ ఆకట్టుకున్నారు. పోటిల్లో ప్రతిభ కనబర్చిన వివిధ పాఠశాలలకు చెందిన 9 మంది విద్యార్థులకు జాయ్ ఆసుపత్రి యాజమాన్యం నగదు పురస్కారం, బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి ఎండి డా.సంజయ్ తపాడియా, వర్ష తపాడియా, డైరెక్టర్ డా.రమేష్ చంద్రలు పాల్గొన్నారు.

బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

ఘట్‌కేసర్, ఆగష్టు 26, ప్రభాతవార్త: బీసీలకు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గోపు బాల్‌రాజ్ యాదవ్ డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య చేపట్టిన సత్యాగ్రహదీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా కృష్ణయ్యను కలిసిన బాల్‌రాజ్‌యాదవ్ పూలదండ వేసి సంఘీభావం తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం చట్టం ఆమోదించిన తర్వాతనే స్థానిక ఎన్నికలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీ సంక్షమ సంఘం ఘట్‌కేసర్ మండల అధ్యక్షులు మెడబోయిన సంజీవ ముదిరాజ్, నాయకులు పల్లె బిక్షపతిగౌడ్, ముంత కుమార్, శ్రావణ్, శ్రీకాంత్, వంశీ, రవి తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న 13 పశువుల పట్టివేత

-ముగ్గురిపై కేసు నమోదు

ఘట్‌కేసర్, ఆగష్టు 26, ప్రభాతవార్త: అక్రమంగా తరలిస్తున్న 13 పశువులను పట్టుకొని ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఘట్‌కేసర్ ఎస్ఐ శేఖర్ తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ యంపేట్ చౌరస్తాలో ఉదయం వాహనాలను ఆపి తనిఖీ చేస్తున్న సమయంలో భువనగిరి వైపు నుంచి ఉప్పల్ వైపుకు వెళ్తున్న ఒక ఆశోక్ లేలాండ్ గూడ్సు వాహనం (ఎపీ39యుజి-2596)ను ఆపి చూడగా 13 దూడలు వాటిలో 9 ఆడ, 4 మగవి ఉన్నాయని తెలిపారు. వాటికి ఆహారం, నీరు, గాలి, వెలుతురు లేకుండా వాహనంలో అత్యంత క్రూరంగా కట్టి తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. విచారించగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనకాపల్లి పాయకరావుపేట నామవరంకు చెందిన డ్రైవర్ దండ మహేశ్ (35) తుని మార్కెట్‌లో దూడలను కొనుగోలు చేసి హైదరాబాద్ సమీపంలోని మహేశ్వరం తుక్కుగూడకు తరలిస్తున్నాడు. అతనితో పాటు లారీ క్లీనర్లు సాయిరాం (38), సురేంద్ర (25)లు దూడలను గూడ్స్ వాహనంలో తరలించగా లారీని స్వాధీనం చేసుకొని ముగ్గురిపై కేసు నమోదు చేసి 13 దూడలను జియాగూడలోని గోశాలకు తరలించినట్లు ఎస్ఐ శేఖర్ తెలిపారు.

మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం

-మట్టిగణపతి పంపిణీలో కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి

రామచంద్రాపురం, ఆగస్టు 26, ప్రభాతవార్త:

వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మట్టి గణపతులను పూజించుకుని పర్యావరణాన్ని కాపాడుకుందామని భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ వెన్నవరం సింధూ ఆదర్శ్‌రెడ్డి సూచించారు. మంగళవారం భారతీనగర్ డివిజన్ వార్డ్ కార్యాలయంలో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో మట్టి గణపతివిగ్రహాల పంపిణీ కార్యక్రమానికి కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రజలకు మట్టి గణపయ్య విగ్రహాలను ఉచితంగా పంపిణీచేశారు. ఈసందర్భంగా కార్పొరేటర్ సింధూ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించాలని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు దూరంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఎల్ఐజీ కాలనీలో వైష్ణవి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన గణేష్ మండపాన్ని కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమాల్లో

ఉల్లాస్ అక్షరవికాసం మార్గదర్శిని కార్యక్రమం విజయవంతం

మంచాల,ఆగస్టు 26, ప్రభాతవార్త:
మండలంలోని ఆరుట్ల గ్రామంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ లో జరిగిన ఉల్లాస్ అక్షరవికాసం మార్గదర్శిని కార్యక్రమం మంగళవారం రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్ల లో నిర్వహించారు. (ఉల్లాస్ వయోజన విద్య యొక్క లక్ష్యాలు) పాఠశాల విద్యావకాశం పొందని 15 సంవత్సరాలు ఆపై బడిన నిరక్షారస్యులను అక్షరాస్యులుగా చేయడం ముఖ్య ఉద్దేశమని ప్రధానోపాధ్యాయులు మోహన్ అన్నారు. పాఠశాల విద్యా అవకాసం పొందని 15 సంవత్సరాలు, ఆ పైబడిన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయడమే కార్యక్రమంలో ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎం గిరిధర్, పిఎస్ హెచ్ఎం మోహన్, ఆర్.పి శ్రీకాంత్, సిఆర్పి గిరీష్, పెరెంట్స్ కమిటీ సభ్యులు కంబాలపల్లి భాస్కర్, డిఆర్పి యాదయ్, శివ సార్, విఓఏ జ్యోతి, జహీర్, వాలంటీర్లు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

కేశంపేట ఆగస్టు 26 ప్రభాతవార్త
కేశంపేట మండల పరిధిలోని సంగెం గ్రామానికి చెందిన బూర్గుల పోచమ్మ,పుట్టొనిగూడెం గ్రామానికి చెందిన కృష్ణయ్య లు అనారోగ్యంతో మృతి చెందారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఈ విషయాన్ని కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి కి ప్రసన్న కన్స్ట్రక్షన్ ప్రొప్రైటర్ యెన్నం గోపాల్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన దాతలు బూర్గుల పోచమ్మ కుటుంబంనికి కేశంపేట మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి 5000వేలు యెన్నం గోపాల్ రెడ్డి 5000వేలు, బుర్ర వెంకటేష్ గౌడ్ బుర్ర యాదగిరి గౌడ్ 2000 అందజేశారు. పుట్టొనిగూడెం గ్రామానికి చెందిన కృష్ణయ్య కుటుంబానికి కేశంపేట మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి 5000వేలు యెన్నం గోపాల్ రెడ్డి 10000 అందజేశారు. మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించిన విశాల శ్రవణ్ రెడ్డి, గోపాల్ రెడ్డి, వెంకటేష్ గౌడ్ యాదగిరి గౌడ్ లకు ప్రజల కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు .ఈ కార్యక్రమంలో బుర్ర వెంకటేష్ గౌడ్ , బుర్ర యాదగిరి గౌడ్,కుమ్మరి నవీన్,బుర్ర పుండరికం,పుట్టొనిగూడెం అర్జునయ్య, సద్దాం, యాదయ్య మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

బిజెపిలో చేరిన యువ నాయకుడు తలసాని పవన్ కుమార్ రెడ్డి

కేశంపేట ఆగస్టు 26 ప్రభాతవార్త
కేశంపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు తలసాని పవన్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన విషయం పాఠకులకు తెలిసింది మంగళవారం తన అనుచర వర్గాలతో కలిసి బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ లోని ఎంపీ కార్యాలయంలో ఎంపీ అరుణమ్మ, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ లు పవన్ కుమార్ రెడ్డికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీడీకే అరుణమ్మ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వ పథకాలను గడపగడపకు చేరవేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి వార్డు మెంబర్ల నుండి జడ్పిటిసి వరకు బిజెపి జెండా ఎగరవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు, కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ శ్రీ నరేంద్ర మోదీ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరంగా వివరించాలని కార్యకర్తలకు సూచించారు . పార్టీలో చేరిన పవన్ కుమార్ రెడ్డి తోపాటు కృష్ణ, శ్రీశైలం, శివ, రాజు, మహేష్, మల్లేష్, రామకృష్ణ, రాము, శంకర్, వంశీ, ప్రవీణ్, ప్రసాద్, రాజశేఖర్, సిద్దు, అఖిల్, మల్లయ్య, రమేష్, పవన్, జంగయ్య, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రభారీ చెంది మహేందర్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పసుల నర్సింహా యాదవ్, కేశంపేట మండల కన్వీనర్ కంచుకోట మహేష్, కరెడ్ల నరేందర్ రెడ్డి, పల్లె అంజయ్య, శివాజీ, తిరుపతి, సతీష్ ,దశరథ, మల్లేష్, భక్తవత్సల్, గణేష్, విమల్, మధు, కుమార్ గుప్త, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వినాయక మండపాలకు విగ్రహాల అందజేత

అభినందనలు తెలిపిన గ్రామస్తులు

కేశంపేట ఆగస్టు 26 ప్రభాతవార్త కేశంపేట మండల పరిధిలోని కొండారెడ్డి పల్లి గ్రామంలో వినాయక విగ్రహ ప్రతిష్టాపనలకు గణపతి విగ్రహాలను మరియు సౌండ్ సిస్తాలను అందజేసిన బి ఆర్ ఎస్ యువ నాయకుడు కాణం ప్రేమ్ కుమార్ గౌడ్. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ దేవుడిపై ఉన్న భక్తి తోనే వినాయక చవితి సందర్భంగా గ్రామంలో యువకులు ఏర్పాటు చేస్తున్న మండపాలకు దాదాపుగా లక్ష ప్రాతికవేల రూపాయల విలువైన గణపతి ప్రతిమలను మరియు సౌండ్ సిస్టం తన సొంత ఖర్చులతో అందజేసినట్లు ప్రేమ్ కుమార్ తెలిపారు, సేవ చేస్తున్న యువకుడు ప్రేమ్ కుమార్ గౌడ్ ను గ్రామస్తులు యువజన సంఘాల సభ్యులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ రవీందర్ గౌడ్, జగన్మోహన్ రెడ్డి, గోపాల్ నాయక్, రవి నాయక్, లింగం నాయక్, సందీప్ నాయక్ శ్రీను నాయక్, సురేష్ కుమార్, సందీప్ గౌడ్, రాజు, మనీష్ గౌడ్,సంతోష్ గ్రామస్తు యువకులు యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

పోచారంలో అనుమానాస్పదస్థితిలో వలస కూలీ మృతి

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 26, ప్రభాతవార్త:
వలస కూలీ అయిన యువకుడు అనుమానస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. సంఘటన వివరాలు స్థానిక పోలీసుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని మల్దా జిల్లా, గాజోల్ గ్రామానికి చెందిన జెట్ లోహర్ (19) అనే యువకుడు పోచారం మున్సిపల్ పరిధిలోని ఇన్ఫోసిస్ వద్ద గల ఎఎస్‌బీల్ నిర్మాణ సంస్థ లేబర్ క్యాంప్‌లో ఉంటూ కూలిగా పనిచేస్తున్నాడు. మంగళ వారం తెల్లవారు జామున లోహర్ ఉరివేసుకుని మృతి చెంది ఉండటంతో స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృత దేహాన్ని పరిశీలించగా మృతుడి గొంతుపై గాయం అయి ఉండటంతో పోలీసులు అనుమానంతో క్లూస్ టీంను రప్పించి ఆధారాలు సేకరించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం యువకుడి మృతదేహాన్ని నగరంలోని గాంధీ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. మృతుడిది హత్యనా, ఆత్మహత్యనా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అనుమానస్పద స్థితిలో మృతి చెందినట్లు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాజు వర్మ తెలిపారు.

రైతాంగానికి అవసరమైన యూరియా అందుబాటులో ఉంచాలి: సిపిఎం

యాచారం,ఆగస్టు 26, ప్రభాతవార్త..
రైతాంగానికి అవసరమైన యూరియాను అందించి పంట రైతులను ఆదుకోవాలని సిపిఎం పార్టీ యాచారం మండల కార్యదర్శి అలంపల్లి నర్సింహా అన్నారు. మంగళవారం యాచారం మండల వ్యవసాయ సహకార సంఘం లో రైతులతో యూరియా సరిపడ అందుబాటులోకి తీసుకురావాలని ఆందోళన చేపట్టారు. సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి రఘునాథ్ తో మాట్లాడటం సమస్యను వివరించారు. ఈ సందర్భంగా నర్సింహా మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు కావలసినంత యూరియా సరఫరా చేయక వివక్ష చూపుతోందని, నెలరోజులుగా నాట్లు వేసిన రైతులు యూరియా దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. యాచారం మండలం సొసైటీలు, ప్రైవేటుషాపులకు 900 మేట్రిక్ టన్నులు యూరియా అవసరం ఉందనీ అన్నారు. ఇప్పటికి 20 లారీలు మాత్రమే వచ్చాయని ఇంకా 25 లారీలు రావాలని అధికారులు తెలిపారు, మార్కెట్ లో యూరియా బ్లాక్ మార్కెట్ ద్వారా అధిక ధరలకు విక్రయమవుతోందని ఆరోపించారు పైగా రైతులను పురుగు మందులు బలవంతంగా కొనాలని ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం రాష్ట్రాలపై వివక్ష చూపుతోందని, తెలంగాణ ప్రభుత్వం రైతుల కోసం పోరాడాలని వారు డిమాండ్ చేశారు. ఖరీఫ్‌కు ముందు యూరియా స్టాక్ సరిపడా ఉందని అధి

వ్యవసాయ సహకార కేంద్ర వద్ద ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతులు సిపిఎం పార్టీ నాయకులు

కారులు చెప్పినా, ఇప్పుడు అది ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. అక్రమ నిల్వలు చేస్తున్న దళారులు, వ్యాపారస్తులపై తనిఖీలు జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పెరుమళ్ళ అంజయ్య మండల కార్యదర్శి వర్గ సభ్యులు పెండ్యాల బ్రహ్మయ్య, రైతులు మేతుకు పల్లి రాములు, బోడ కృష్ణ,పోలే సత్యనారాయణ ,వెంకన్న ఎల్లయ్య జంగయ్య, కే భూపాలు ,నరసింహ రాములు ,బొడ జంగయ్య ,సత్తయ్య రామచెంద్రి , రాంరెడ్డి,తదితరులు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని రక్షించాలి

-జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

వికారాబాద్, ఆగష్టు 26, ప్రభాతవార్త ః
మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని రక్షించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో వినాయక చవితి వేడుక ను పురస్కరించుకునిమంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, సుధీర్ ,అసిస్టెంట్ కలెక్టర్ హార్స్ చౌదరి లతో కలిసి అధికారులకు,ఉద్యోగులకు మట్టి గణపతులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగాఅదనపు కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లా లో 12 వేల మట్టి వినాయక ప్రతిమల ు పంపిణీ చేయడం జరిగిందన్నారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి గణపతి విగ్రహాల ు చెరువుల మట్టి తో తయారు చేసి చెరువు లోనే నిమజ్జనం చేద్దాం పోస్టర్‌ను విడుదల చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమల ు కాలుష్య నియంత్రణ మండలి ఉచితంగా పంపిణీ చేస్తుందని తెలిపారు. పర్యావరణ సమతుల్యత కోసం మట్టి విగ్రహాల ు ప్రతిష్టించాలన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, ఇతర రసాయనిక రంగులతో రూపొందించిన విగ్రహాల కారణంగా జల

మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

వనరులు కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజలందరూ మట్టి గణపతుల ు ప్రతిష్టించి, పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విద్యా శాఖ అధికారి రేణుకా దేవి, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి అసిస్టెంట్ ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ సిద్ధార్థ, జిల్లా శిశు సంక్షేమ అధికారి కృష్ణ వేణి, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, డిపిఆర్ఓ చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలంటూ ధర్నా

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 26, ప్రభాతవార్త
ఆశవర్కర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని, కనీసవేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ మేడ్చల్ కలెక్టరేట్ వద్ద తెలంగాణ ఆశా వర్కర్ల యూనియన్ మేడ్చల్ జిల్లా కమిటీ అధ్యక్షురాలు ఏ.హేమలత, ఎం.రేవతి కల్యాణిల ఆధ్వర్యంలో ధర్నా చేశారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద జిల్లా నుంచి విచ్చేసిన ఆశవర్కర్లు పెద్ద ఎత్తున చేరుకుని ధర్నా చేసి సమస్యలు పరష్కరించాలంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశవర్కర్లకు నెలకు 18వేల రూపాయల వేతనం ఇవ్వాలని, గ్రాడ్యుటీ,పెన్షన్ కల్పించాలని, పనిభద్రత కల్పించాలని, అసభ్యంగా ప్రవర్తిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని, అధికారుల వేధింపులను అరికట్టాలని, ఆశావర్కర్లకు పని వత్తిడి తగ్గించాలని, ఆశాలకు ఆశ మాన్యువల్ పనినే చేయించాలని, ఇతర పనులు చేయించవద్దని, ఆశాలకు భీమా పథకం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆశవర్కర్లతో వెట్టిచాకిరి చేయించారని, సమ్మెలు చేస్తుంటే కాంగ్రెస్ నాయకులు విచ్చేసి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆశవర్కర్లకు కనీస వేతనాలు అమలు చేస్తామని, సమస్యలు పరిష్కరించటం జరుగుతుందని హామీలు ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన తరువాత ఆ వాగ్దానాలను కాంగ్రెస్ ప్రభుత్వం మరిచిందని వారు విమర్శించారు. ఆశవర్కర్ల పైన ఏఎన్ఎంలు, సూపర్‌వైజర్ల, డాక్టర్ల వేధింపులు పెరిగినట్లు వాటిని ఆపాలని వారు డిమాండ్ చేశారు. ఆశలకు ఇన్సురెన్స్, పిఎఫ్ వంటి సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఆశవర్కర్లు పనిచేయటం లేదని

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద ఆశవర్కర్లు ధర్నా చేసిన దృశ్యం

పారితోషికాలు తగ్గించాలన్న వ్యతిరేక విధానాన్ని వెన్కి తీసుకోవాలని యధావిధిగా పారితోషికాలు సకాలంలో అందజేయాలని వారు డిమాండ్ చేశారు. ఆశవర్కర్ల సమస్యలు ఎన్నో ఏళ్ల నుంచి అపరిష్కరితంగ ఉన్నట్లు వాటిని ప్రభుత్వం స్పందించి అమలు చేయాలని వారు కోరారు. ప్రభుత్వం స్పందించకుంటే ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లనున్నట్లు తెలిపారు. ఆ తరువాత ఆశవర్కర్ల నాయకురాల్లు కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తను కలిసి వినతిపత్రాన్ని అందజేశామన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో వారితో పాటు జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు ఎన్.శ్రీనివాస్, ఆశవర్కర్ల జిల్లా నాయకులు రాధా,కోమలత, వాసంతి, అనిత, సబియా, లత, పద్మ, లలిత, కవిత, యాదమ్మ, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

శామీర్‌పేట పెద్ద చెరువులో వినాయకుల నిమజ్జనానికి ముందస్తు ఏర్పాట్లు

-రోడ్ల నిర్మాణాలు,బారికేడ్స్,విద్యుత్ లైటింగ్స్,క్రేన్‌ల ఏర్పాట్లు
-నేటి నుంచి వినాయక ఉత్సవాలు షురూ..

శామీర్‌పేట, ఆగస్టు 26, ప్రభాతవార్త
శామీర్‌పేట పెద్ద చెరువులో వినాయకుల నిమజ్జనం కోసం ముందస్తు ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. వినాయక చవితి పండుగ బుధవారం ఉన్నందున ఇక వినాయక విగ్రహాల ఏర్పాటు జరిగి ఉత్సవాలు ప్రారంభం అవుతున్నందున ముందస్తుగానే వినాయకుల విగ్రహాల నిమజ్జనం కోసం జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తుంది. శామీర్‌పేట రాజీవ్‌రహదారి మెయిన్‌రోడ్డు నుంచి చెరువులోపలికి వెళ్లటానికి మట్టి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. రాకపోకల కోసం రెండు రోడ్లను చెరువు ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్నారు. ఈ సారి చెరువులో మార్కండేయ దేవాలయం వైపున తెలంగాణ బోర్డు దగ్గర వినాయకుల నిమజ్జనం కోసం భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే క్రేన్‌లు రావటం, బారికేడ్స్, విద్యుత్ లైట్స్ కూడ ఏర్పాటు చేయనున్నారు. చెరువు వద్ద పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. వినాయక చవితి పండుగ తరువాత మూడవ రోజు నుంచే వినాయక విగ్రహాలను పూజలు చేసి నిమజ్జనానికి భక్తులు ఈ చెరువుకు తీసుకరానున్నారు. ప్రధానంగ మూడు, ఐదవ, ఏడవ, తొమ్మిదవ, పదకొండవ రోజులలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయటానికి ప్రజలు, భక్తులు రావటం జరుగుతుంది. అయితే ఎక్కువగా నగరంలో జరిగే వినాయక నిమజ్జనం రోజున పెద్ద ఎత్తున శామీర్‌పేట పెద్ద చెరువుకు శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని గ్రామాలతో పాటు నగర శివారులోని అల్వాల్, బొల్లారం పలు ప్రాంతాల నుంచి కూడ వినాయకులను నిమజ్జనం కోసం తీసుకరానున్నారు. శామీర్‌పేట పెద్ద చెరువు రాజీవ్‌రహదారికి పక్కనే ఉండటంతో భారీ సంఖ్యలోనే భక్తులు పాల్గొననున్నారు. దీంతో ముందస్తుగానే సంబంధి

శామీర్‌పేట పెద్ద చెరువులో వినాయకుల నిమజ్జనాల కోసం ముందస్తు ఏర్పాట్లు జరుగుతున్న దృశ్యం

త అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఈ పెద్ద చెరువును జిల్లా కలెక్టర్ మనుచౌదరి, అదనపు కలెక్టర్ రాధికగుప్తా, డిసిపి కోటిరెడ్డిలు సందర్శించి పరిశీలించిన సంగతి తెలిసిందే. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చెరువు ప్రాంగణంలో నిమజ్జనం కోసం ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ సారి కొత్తగా చెరువులోపలికి రోడ్లు వేయటం, ముందస్తుగానే ఏర్పాట్లు చేయటం ప్రాధాన్యతను సంతరించుకుంది. జిల్లా సంబంధిత అధికారులు, పోలీసులు అందరు కూడ అప్రమత్తంగ ఉంటూ వినాయకుల ఉత్సవాలు, నిమజ్జనం కార్యక్రమాలు ప్రశాంతంగ జరిగేలా ఏర్పాట్లు చేస్తున్నారు. చెరువు ప్రాంగణంలో వైద్య శిబిరం ఏర్పాటుకు, పారిశుద్యం పనుల నిర్వాహణ పరిశుభ్రతకు కూడ సంబంధిత అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలి

పీఎస్‌లో సమీక్ష నిర్వహిస్తున్న అదనపు డిసిపి వెంకటరమణ

ఘట్‌కేసర్, ఆగష్టు 26, ప్రభాతవార్త: వినాయక నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యేవరకు అధికారులు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని మల్కాజ్‌గిరి జోన్ అదనపు డీసీపీ వెంకటరమణ అన్నారు. ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఆయన అన్ని శాఖల అధికారులతో నిమజ్జన ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. అంతకుముందు ఎదులాబాద్ లక్ష్మీనారాయణ చెరువును ఆయన సందర్శించి ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. ఈనెల 29 నుంచి వినాయక నిమజ్జనం మొదలవుతుందని నగర శివారు ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో విగ్రహాలు చెరువులో వేస్తారని సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండి సమన్వయంతో నిమజ్జనాన్ని సజావుగా ముగిసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈసమావేశంలో మల్కాజ్‌గిరి ఏసీపీ చక్రపాణి, ఘట్‌కేసర్, పోచారం ఐటీసీ ఇన్‌స్పెక్టర్లు ఎం.బాలస్వామి, బి.రాజువర్మ, డిఐ జె.శ్రీనివాస్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రవీందర్, ఘట్‌కేసర్, పోచారం మున్సిపల్ కమిషనర్లు పంజాల రాజేశ్‌గౌడ్, నిత్యానంద్, ఎస్ఐలు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలకు ఉచితంగా మైక్‌సెట్ అందజేత

తూంకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి ఉచితంగా మైక్‌సెట్‌ను అందజేయగా,పాల్గొన్న నాయకులు

శామీర్‌పేట, ఆగస్టు 26, ప్రభాతవార్త
తూంకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మేడ్చల్ జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి ఉచితంగా నాణ్యమైన ఫోర్టబుల్ మైక్‌సెట్‌ను అందజేశారు. విద్యార్థులకు అసెంబ్లీ కోసం పాఠశాలకు ఆయన అందజేశారు. మంగళవారం శామీర్‌పేట మండలంలోని తూంకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం పోర్టబుల్ మైక్‌సెట్‌ను ఉచితంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డికి జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించే సదుపాయాలను విద్యార్థులు ఉపయోగించుకోవాలని అన్నారు. విద్యార్థుల కష్టపడి చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో తూంకుంట గ్రామ మాజీ సర్పంచు ఎద్దు నాగేశ్‌యాదవ్, మున్సిపల్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు బి.నాగమణి, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు ఎస్.వేణుగోపాల్‌రెడ్డి, టిఆర్ రవీందర్‌గౌడ్, బి.భూపాల్‌రెడ్డి, జి.ప్రదీప్‌కుమార్, ఎం.బిక్షపతి, ఆర్.శశిధర్‌రెడ్డి, పలువురు నాయకులతో పాటు పాఠశాల హెచ్ఎం వెంకట్‌రెడ్డి,ఉపాధ్యాయులు తిరుమలేశ్, సత్తిరెడ్డి,పాల్గొన్నారు.

స్కూల్లో మట్టి గణపతుల తయారీ

జోవియాల్ స్కూల్లో మట్టి గణపతులతో విద్యార్థిని విద్యార్థులు

యాచారం,ఆగస్టు 26, ప్రభాతవార్త
యాచారం మండల కేంద్రంలోని జోవియల్ పాఠశాలలో వినాయక చవితి పురస్కరించుకొని పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు మట్టి గణపతుల విగ్రహ మూర్తి తయారు చేయించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రేఖ శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ప్రకృతి ని పరిరక్షించడంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వాడకుండా మట్టి గణనాథులను పూజించాలని విద్యార్థులకు మట్టి గణపతి తయారు చేపించి వారికి అవగాహన కల్పించారు.

దౌల్తాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రెషర్స్ డే

ప్రెషర్స్ పార్టీలో పాల్గొన్న విద్యార్థులు,ఉపాధ్యాయులు

దౌల్తాబాద్,ఆగస్టు 26,ప్రభాతవార్త:
దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ప్రిన్సిపల్ అధ్యక్షతన ప్రెషర్స్‌పార్టీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యంగా అతిథిగా వచ్చిన రిటైర్డ్ ప్రిన్సిపాల్ హనుమంతు సార్ మాట్లాడుతూ...కళాశాలలో ప్రెషర్స్ పార్టీ ఏర్పాటు చేయ్యడం ఈ సమావేశానికి నన్ను అతిథిగా ఆహ్వానించడం సంతోషంగా ఉందన్నారు.విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్‌ని,అధ్యాపకులను ఈ సంధర్భంగా అభినందించారు.విలువతో కూడిన విద్యను దౌల్తాబాద్ కళాశాల అందిస్తుందని కొనియాడారు.ఉలితో చెక్కితేనే శిల శిల్పంగా మారుతుందని,విధ్యార్థులు కూడా కష్టాలు తట్టుకొని నిలబడితేనే ప్రయేజకులు అవుతారని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఎంఈఓ వెంకటస్వామి మాట్లాడుతూ..మన మండల కేంద్రంలోని ప్రతీ సంవత్సరం 300 కు పైగా విద్యార్థులు పదవ తరగతి పూర్తి చేస్తున్నాంని,అలాంటి వారికోసం మన దౌల్తాబాద్‌లో కళాశాల ప్రారంభం కావడం సంతోషమన్నారు.మండల కేంద్రంలోని వివిధ పాఠశాలల్లో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఈ కళాశాలలో చేరే విధంగా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ వసంత మాట్లాడుతూ..ఈ కళాశాలలో విధ్యార్థులు చదువుతో పాటు,సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా ప్రతిభను కలిగి ఉన్నారని,అలాంటి విద్యార్థులను మరింత ప్రతిభావంతులుగా తయారు చేసేందుకు కళాశాల అధ్యాపకులు నిరంతరం కష్టపడుతున్నారని పేర్కొన్నారు.ఈ విద్యా సంవత్సరం వికారాబాద్ జిల్లాలోనే ఫ్రెషర్స్ పార్టీ నిర్శహించిన మొదటి కాలేజ్ గా దౌల్తాబాద్ కాలేజ్ గుర్తింపు పొందిందన్నారు.విద్యార్థులు అద్భుతమైన పాటలతో,మాటలతో,డ్యాన్సులతో ప్రశాంతమైన వాతావరణంలో ఫ్రెషర్స్ పార్టీ జరిగిందని,ఈ సంధర్భంగా దానికి సహకరించిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రిటైర్డ్ ప్రిన్సిపాల్ హనుమంతు,విశిష్ట అతిథిలుగా ఎంఈఓ వెంకటస్వామి,రిటైర్డ్ ఎంఈఓ బాబుసింగ్,రిటైర్డ్ హెడ్మాస్టర్ ప్రభాకర్,స్థానిక హైస్కూల్ హెడ్మాస్టర్ శ్రీహరి రెడ్డి,ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ సాయిలు, కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

గణపతి ప్రతిష్టకు మండపాలు ముస్తాబు

-నేడు ఘట్‌కేసర్‌కు ఎమ్మెల్యే మల్లారెడ్డి రాక



ఘట్‌కేసర్‌లో ఆర్‌కే శివాజీయూత్ ఏర్పాటు చేసిన వినాయక మండపం

ఘట్‌కేసర్, ఆగష్టు 26, ప్రభాతవార్త:
బుధవారం వినాయక చవితి సందర్భంగా గణ

న్యాయవాదుల రక్షణకు ప్రత్యేక చట్టం

వికారాబాద్ అధ్యక్షుడు నూలి బస్వరాజ్ డిమాండ్

నిరసనలో పాల్గొన్న వికారాబాద్ అడ్వకేట్లు.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 26, ప్రభాతవార్త : కూకట్‌పల్లి కోర్టు బార్ అసోసియేషన్ సభ్యుడైన అడ్వకేట్ శ్రీకాంత్‌పై దుండగుల దాడికి నిరసనగా మంగళవారం వికారాబాద్‌లో న్యాయవాదులు నల్లబ్యాడ్జీలు ధరించి విధులను బహిష్కరించారు. అధ్యక్షుడు నూలి బస్వరాజ్ పటేల్ మాట్లాడుతూ రోజురోజుకు న్యాయవాదులపై దాడులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తమ రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు చేయడం అవసరమని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావాలని కోరారు. ఈ చట్టం సాధించేందుకు కలిసికట్టుగా ఉద్యమిద్దామని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి పోలీస్ వెంకట్‌రెడ్డి, న్యాయవాదులు కమాల్‌రెడ్డి, గాజుల లవకుమార్; గోవర్ధన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, యాదవరెడ్డి, సంపూర్ణ ఆనంద్, శంకరయ్య, మాధవరెడ్డి, శక్లవర్ధన్‌రెడ్డి, మొహద్ రఫీ, అశోక్‌కుమార్, శుభప్రద్‌పటేల్, ఆనంద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమానికి సిఎం రేవంత్ రెడ్డి కృషి

: యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వినోద్ కుమార్

చౌదరిగూడ వార్డు కార్యాలయంలో పేదలకు నూతనంగా మంజూరైన రేషన్ కార్డు పంపిణీ చేస్తున్న మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్ కుమార్.

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 26, ప్రభాతవార్త: పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నాడని ఘటకేసర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేశవపుల వినోద్ కుమార్ అన్నారు. పోచారం మున్సిపల్ చౌదరిగూడ వార్డు కార్యాలయంలో మంగళవారం నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను లబ్దిదారులకు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకై రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. ఉచిత కరెంటు, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, సన్న బియ్యం పంపిణీ, రేషన్ కార్డుల హామీని నేరవేర్చినట్లు తెలిపారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపనులు ప్రారంభమైనట్లు తెలిపారు. రేషన్ కార్డురాని వారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని అర్హులకు అందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ్లగూడ అనిల్ గౌడ్, బోజిరెడ్డి, పి. నర్సింగ్ రావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

వినాయక చవితిని శాంతియుతంగా నిర్వహించుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న యస్.ఐ

మర్పల్లి ఆగష్టు 26 ప్రభాతవార్త : మండలంలోని అన్ని గ్రామాలలో వినాయక చౌతి పండుగలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలనీ మర్పల్లి యస్.ఐ రహుఫ్ అన్నారు. మర్పల్లి పోలీస్ స్టేషన్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మండపాల నిర్వకులు, మతపెద్దలు ,పజ్రాప్రతినిధులు హాజరైనారు. మండపాల నిర్వహాకులు తప్పని సరిగా పోలీస్ అనుమతి తీసుకోవాలనీ, మండపాల ఏర్పాటు చేసే సమయంలో పలు జాగ్రతలు పాటించాలనీ మండపాల వద్ద రాత్రీ సమయంలోతప్పని సరిగా ఇద్దరు నిర్వహాకులు ఉండాలనీ అదే విదంగా మండపాల సమీపంలో ఏలాంటి విద్యుత్ వైర్లు లేకుండా చూసుకోవాలనీ డిజే, బారి సౌండ్‌లకు అనుమతి లేదనీ ఆయన తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాఉలుపడుతే చట్టపరంగా చర్యలు తప్పవని ఆయన అన్నారు ఈసమావేవంలో డిప్యూటీ తహశీల్దార్ పలువురు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ

మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న లయన్స్‌క్లబ్ అధ్యక్షులు

కొడంగల్, అగష్టు 26ప్రభాతవార్త

వినాయక చౌవితి పర్వదినాన్ని పురస్కరించుకొని లయన్స్‌క్లబ్ అఫ్ కొడంగల్ వారి అధ్వర్యంలో పట్టణ ప్రజలకు మట్టి వినాయకులను పంపిణీ చేశారు. మంగళవారం పట్టణంలోని శ్రీవిద్య పాఠశాల, కేశవస్వామి ఆలయంలో నిర్వహించిన కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు, సామాజిక కార్యకర్త మురారి వశిష్ట అధ్వర్యంలో పట్టణంలో మట్టి వినాయకుల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతిఒక్కరు తమవంతు కృషి చేయాలన్నారు. వినాయక చౌవితి ఉత్సవాల్లో భాగంగా మట్టి వినాయకులను ప్రతిష్టించి పూజలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. 51మందికి మట్టి వినాయకులను అందజేశారు. అలాగే పట్టణ మాజీ మున్సిపల్ చైర్మేన్ ఆర్.జగదీశ్వర్‌రెడ్డి పట్టణ ప్రజలకు, ఇంటింటికి మట్టి వినాయకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు మిఠాయి రాజేందర్, దామోదర్‌రెడ్డి ,భీంరాజ్, మునీర్, ఎస్ఎం.గౌసన్, శ్రీశైలం, డాక్టర్ సాకేత్, కపిల్‌దేవ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతులను పూజించడం శ్రేయస్కరం

నందిగామ ఆగస్టు 26 ప్రభాతవార్త

మట్టి వినాయకులను తయారు చేసిన హైస్కూల్ విద్యార్థులు.

పార్వతీదేవి అమ్మవారు శరీరం శుభ్రం చేసుకున్న నలుగు మట్టి నుండి వినాయకుడు ఉద్భవించాడని మన పురాణాలు చెబుతున్నాయని, ప్రకృతిని కాపాడడం కోసం మట్టి వినాయకులను పూజిద్దా మని మంగళవారం నందిగామ మండల కేంద్రంలోని హైస్కూల్ విద్యార్థులు మట్టి వినాయకులను తయారు చేశారు. పర్యావరణ పరిరక్షణ.. భావితరాల సంరక్షణ ను గుర్తుచేసి విద్యార్థుల చిట్టి చేతులతో మట్టి విగ్రహాలను తయారు చేయించిన నందిగామ హై స్కూల్ హెడ్మాస్టర్ సుధాకర్ ను పలువురు అభినందించారు.

యూరియా లభ్యతపై రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దు

-జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

వికారాబాద్, ఆగష్టు 26, ప్రభాతవార్త : యూరియా లభ్యతపై రైతులు ఎలాంటి ఆందోళన చెందకూడదనే భరోసా ఇవ్వాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్లోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లాలో యూరియా లభ్యత, సరిహద్దుల్లో చెక్ పోస్టుల ఏర్పాటు తదితర అంశాలపై వ్యవసాయ అధికారులతో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో రైతులకు యూరియా లభ్యతకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అందుబాటులో ఉంచే విధంగా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. గత సంవత్సరం జిల్లాలో 19764 మెట్రిక్ ట న్నుల యూరియా ను అందించడం జరిగిందని, ఈ సంవత్సరం కూడా ఇప్పటివరకు 19534 మెట్రిక్ టన్నుల యురియా సరఫరా చేయడం జరిగిందన్నారు. వారం రోజుల్లోగా జిల్లాకు అదనంగా 1080 మెట్రిక్ ట న్నుల యూరియా రావాల్సి ఉందని ఆయన తెలిపారు. మండల వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు యూరియా విక్రయ కేంద్రాల వద్ద ఉంటూ క్షుణ్ణంగా పరిశీలిస్తూ రైతులకు యూరియా అందే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా నుండి యూరియా అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలించకుండా ఉండేందుకు సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్టుల ు నిర్వహించి తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి యూరియా ఇతర ప్రాంతాలకు తరల కుండ అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. నానో యూరియా పై రైతులకు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. నానో యూరియా ను నేరుగా మొక్కలు, ఆకులపై పిచికారి చేయవచ్చు అనే విషయాన్ని రైతులకు తెలియజేస్తూ వారిని ప్రోత్సహించాలని ఆయన అధికారులకు సూచించారు. ఇప్పటికీ జిల్లాలో 1000 లీటర్ల నానో యూరియా అందుబాటులో ఉందని ఆయన తెలిపారు. నానో యూరియా ను ఉపయోగించడం ద్వారా రైతులు సాంప్రదాయ యూరియా ఏరువులపై ఆధారపడటాన్ని తగ్గించవచ్చని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాజారత్నం, ఏడిఏ సందీప్ కుమార్, ఎడిలు ప్రసన్న లక్ష్మి, శంకర్ నాయక్, వెంకటేశం పాల్గొన్నారు.

సాదా బైనామ భూములకు చట్టబద్ధత కల్పించాలి

..సాదా బైనామ కలిగి కబ్జాలో ఉన్న వారికి పట్టాలు ఇవ్వాలి

బ్యానర్ విడుదల చేస్తున్న కందనెల్లి గ్రామస్థులు

పెద్దేముల్, ఆగస్టు 26, ప్రభాతవార్త: సాదా బైనామ భూములకు చట్టబద్ధత కల్పించి, కబ్జాలో ఉన్న వారికి తక్షణమే పట్టాలు ఇవ్వాలని బాధిత సాదా బైనామాభూయజమానులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెద్దేముల్ మండలం కందనెల్లి గ్రామానికి చెందిన సాదా బైనామా భూ యజమానులు లియాఖత్ అలీ, శ్రీనివాస్‌రెడ్డి, అంజిలప్ప, బోయిని వెంకటప్ప తదితరులు మంగళవారం మండల తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్‌కు మెమోరండం అందజేసి బ్యానర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కందనెల్లి గ్రామానికి చెందిన అంపల్లి సాయప్ప అనే వ్యక్తి దగ్గర సుమారు 80 సంవత్సరాల క్రితం మా పెద్దలు సర్వే నెంబర్ 1లో 2-14 ఎకరాల భూమిని సాదా బైనామ కింద కొనుగోలు చేశారు. నాటి నుంచి నేటి వరకు అట్టి భూమిలో పెంట కుప్పలు వేస్తు అవసర నిమిత్తం పంటసాగు చేస్తు కబ్జాలో ఉన్నామని అన్నారు. సాదా బైనామ కలిగిన తమకు పట్టాలు ఇవ్వలేదని అన్నారు. తమకు ఎలాంటి ప్రభుత్వ ఆధారం లేకపోవడంతో అట్టి భూముల్లోకి పలువురు చోరబడి ఆక్రమించేందుకు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. 80 సంవత్సరాలుగా కబ్జాలో ఉన్న సాదా బైనామ భూములకు చట్టబద్ధత కల్పించి, పట్టాలు ఇచ్చి తమకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు, వినతిపత్రం అందజేసిన వారిలో నర్సిములు, రాజు, నరేష్, కావలివెంకటయ్య, సంపల్లి రాములు, అంజిలయ్య, సత్తార్, ఇబ్రాహీం, నవాబు, నరేందర్ తదితరులు ఉన్నారు.

సాదా బైనామా పట్టాలకు సంబంధించి ఎలాంటి అవకాశం లేదు : తహసిల్దార్

ప్రస్తుత సాదా బైనామా భూముల పట్టాలకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఎలాంటి అవకాశం లేదని మండల తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్ అన్నారు. ప్రభుత్వం ద్వారా ఎవైన అవకాశాలు ఉంటే భూమికి సంబందించిన ఆధారాల ప్రకారం పట్టాలు కల్పించేందుకు ప్రయత్నిస్తామని అన్నారు.

న్యాయం కోసం చేవెళ్ల పోలీసు స్టేషన్ ఎదుట కుటుంబ సభ్యుల ఆందోళన

-దళితులు అంటే చిన్న చూప..

-లారీ డ్రైవర్‌ని అదుపులోకి తీసుకోని పోలీసులు

బాధితులకు న్యాయం చేయాలని చేవేళ్ల పోలీసు స్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న కోట్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుందరి అనిల్, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంకటేష్‌యాదవ్,

కోట్‌పల్లి, ఆగస్టు 26, ప్రభాతవార్త; రంగారెడ్డి జిల్లాలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. చేవెళ్ల సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి కూతుళ్లు దుర్మరణం చెందారు. పాఠశాల నుంచి ఇంటికి తిరిగి వెళ్ళుతుండగా లారీ రూపంలో వచ్చిన మృత్యువు వారిని కబలించింది. ఈ హృదయ విదారక ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. వికారాబాద్ జిల్లా కోట్‌పల్లి మండల పరిధిలోని బీరోల్ గ్రామానికి చెందిన తాండ్ర రవీందర్ (35) తన కుమార్తె కృప (12)ను ద్విచక్ర వాహనంపై ఇంటికి తీసుకువెళ్ళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. కృప చేవేళ్ళలోని గురుకుల పాఠశాలలో 7,వ తరగతి చదువుతోంది. పాఠశాల ముగిసిన తరువాత తండ్రి తన కుమార్తెను ఇంటికి తీసుకువెళ్ళుతుండగా ఈ దుర్ఘటన సంభవించింది వారు ప్రయాణిస్తున్న మార్గంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన లారీ వారి ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అదుపు తప్పి కిందపడిన తండ్రి కూతుళ్లపై నుంచి లారీ దుసుకెళ్లింది. లారీ టైర్లు కింద నలిగిపోవడంతో ఇద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. తండ్రి కూతుళ్లు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో గ్రామంలో వారి కుటుంబంలో స్థానికంగా విషాదఛాయలు అలుముకున్నాయి. ఇంత జరిగిన పట్టించుకొని అధికారులు దళితులు అంటేనే చిన్న చూప అని చేవేళ్ల పోలీసు స్టేషన్ ఎదుట కోట్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, సుందరి అనిల్, కోట్‌పల్లి మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ అధ్వర్యంలో చేవేళ్ల పోలీసు స్టేషన్ ఎదుట బాధితులకు న్యాయం చేయాలని బాధిత కుటుంబ సభ్యులతో కలిసి గంటపైగా ధర్నా నిర్వహించారు. బాధితులకు న్యాయం చేసేదాక ఇక్కడి నుంచి కదులేది లేదని తెల్చి చేపడంతో పోలీసులు ఎంత చెప్పిన ధర్నా విరమించకపోవడంతో దింతో తెలంగాణ రాష్ట్ర శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌తో చరవాణీలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుందరి అనిల్ ఫోన్‌లో మాట్లాడగా బాధితులకు న్యాయం చేస్తామని హమీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈకార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షులు రాంచెంద్రరెడ్డి, బీరోల్ మాజీ ఉప సర్పంచు రాజు, కొండల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే ఉన్నత స్థితి : ఎంఈఓ హరిలాల్

నాగిరెడ్డి పల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో కల్సి అల్పాహారం తీసుకుంటున్న ఎంఈఓ హరిలాల్

బొంరాస్‌పేట్, ఆగష్టు 26, ప్రభాతవార్త : చదువు తోనే ప్రతి ఒక్కరు ఉన్నత స్థితిని సాధించ వచ్చని మండల విద్యాధికారి హరిలాల్ విద్యార్థులకు వివరించాడు. మంగళవారం మండల పరిధిలోని నాగిరెడ్డి పల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల ను ఆయన సందర్శించాడు. ఉదయం విద్యార్థులతో కలిసి ఆయన అల్పాహారం చేశాడు. అల్పాహారం మె ను ప్రకారం ప్రతి రోజూ పెడుతున్నారా అని విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల విద్యార్థుల అభ్యాసన స్థాయిని ఎం ఈ ఓ పరిశీలించాడు. అనంతరం పాఠశాల లోని గ్రంథాలయంను పాఠశాల ఉపాద్యాయుడు సాయిలయ్య తో కల్సి ఎం ఈ ఓ పరిశీలించి అక్కడున్న పుస్తకాల ు విద్యార్థులచే చదివించాడు. గ్రంథాలయ ప్రాముఖ్యత ను విద్యార్థులకు ఆయన తెలియ జేశాడు. క్రమం తప్పక ప్రతి ఒక్కరూ విధిగా పాఠశాలకు హాజరై ప్రభుత్వ పథకాలు అందిపుచ్చుకొని శ్రద్ధగా చదువు కోవాలని చదువు తోనే ఉన్నత స్థితి సాధ్యమని ఎం ఈ ఓ విద్యార్థులకు తెలియజేశాడు.

కరెంట్ షాక్‌తో పాడి ఆవు మృతి

షాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త:

షాబాద్ మండల పరిధిలోని దైవాలగూడ గ్రామంలో కరెంట్ షాక్‌తో ఆవు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే దైవాలగూడ గ్రామానికి చెందిన తాళ్లపల్లి అనిల్ తండ్రి నర్సింలు కి చెందిన ఆవు తన పొలంలో మే స్తుండగా విద్యుత్ తీగ తగిలి కరెంట్ షాక్ తో పాడి ఆవు మృతి చెం దింది. ఆవు అంచనా విలువ 1,30,000 వరకు ఉంటుంది. ఆవు ఒక పూటకు పది లీటర్ల వరకు పాలు ఇస్తుందని, వాటితోనే జీవనోపాధి కలుగుతుందని రైతు అనిల్ తెలిపాడు. అధికారులు స్పందించి తనకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతు తన ఆవేదన వ్యక్తం చేశాడు.

రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు

మండల వ్యవసాయ అధికారి తులసీ

కొడంగల్, అగష్టు 26ప్రభాతవార్త

సబ్సిడీపై అందిస్తున్న వ్యవసాయ పనిముట్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి జీ.తులసీ అన్నారు. మంగళవారం అమె విలేకరులతో మాట్లాడుతూ ఎస్ఎంఏ ఎం పథకం 2025=26లో భాగంగా రైతులకు సబ్సిడీపై వివిధ రకాల వ్యవసాయ పనిముట్ల అందించడం జరుగుతుందన్నారు .ఇందుకుగాను ఎస్సీ, ఎస్టీ, మహిళా, చిన్న సన్నకారు రైతులకు(5 ఎకరాల లోపు భూమి కలిగిన వారు) 50శాతం సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు అందించడం జరుగుతుందన్నారు. అలాగే పెద్దకారు రైతులకు 40శాతంపై వ్యవసాయ పనిమట్లు అందించనున్నట్లు పేర్కొన్నారు. కాగా వ్యవసాయ చేస్తు ఇప్పటివరకు యాంత్రీకరణ పథకంలో లబ్ది పొందిన రైతులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. సబ్సిడీపై అందించే వ్యవసాయ పనిముట్లలో బ్యాటరీ స్ప్రేయర్లు 250, పవర్ స్ప్రేయర్లు 42, రోటావేటర్లు 13, సడీడ్ కమ్ ఫర్టిలేజర్ డ్రిల్(విత్తనాల, ఎరువుల డ్రిల్ యంత్రం) 3, డిస్క్, హారో, కల్టివేలర్లు, ఎంబీ ప్లౌ, కేజీవీల్స్, రోటోవడ్లర్ 20, బండ్ ఫార్మర్ 01, బండ్ ఫార్మర్(పీటీఓ ఆధారిత) 01, పవర్ వీడర్ 02, బ్రష్ కట్టర్ 03, పవర్ టిల్లర్లు 02, స్ట్రా బాలర్స్ 01 అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఇందులో రోటావేటరర్లు, కల్టివేటర్‌లు, ఎంబీ ప్లమ్, కేజ్‌వీల్స్ పొందాలనుకునే రైతుల పేరుపై ట్రాక్టర్ ఆర్‌సీ తప్పనిసరిగా ఉండాలని చెప్పారు. ఆయా సబ్సిడీ వ్యవసాయ పనిముట్ల పొందాలనుకే రైతులు ధరఖాస్తు ఫారం, పట్టాదారు పాస్‌బుక్(జిరాక్స్), ఆధార్‌కార్డు (జిరాక్స్), ట్రాక్టర్ ఆర్‌సీ (జిరాక్స్) అవసరమైతే, భూసా పరీక్ష కార్డు తప్పనిసరిగా ఉండాలన్నారు. అబ్దిదారుల ఎంపిక అనంతరం సంభందిత పరికరం సరఫరా చేసే కంపెనీ పేరుపై డిమాండ్ డ్రాఫ్ట్ (డీడీ) తీసుకురావా ల్సి ఉంటుందని, ఇందుకు గాను రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి తులసీ తెలిపారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన రైతులు

నందిగామ ఆగస్టు 26 ప్రభాతవార్త

దశాబ్ద కాలంగా విద్యుత్ లో వోల్టేజ్ తో సతమతమైన నందిగామ శివారు రైతులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక చొరవతో రైతుల దశాబ్దాలతో కల నెరవేరినట్లు అయింది. లోవోల్టేజ్, పైగా అరకోర విద్యుత్ కోతలతో ఎన్నో ఏళ్లుగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రైతుల వినతి మేరకు విద్యుత్ అంతరాయం కలగకుండా, నిరంతర విద్యుత్ కోసం ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేసి విద్యుత్ సమస్యను తీర్చినందుకు ఎమ్మెల్యేకు రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

యూరియా కోసం బిఆర్ఎస్ ధర్నా

మర్పల్లి ఆగస్టు 26 ప్రభాతవార్త : రైతులకు యూరియా సరఫరా చేయడంలో కాంగ్రేస్ ప్రభుత్వం విఫలమైందనీ రైతులకు సకాలంలో యూరియ సరఫరాచెయ్యాలనీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల కేంద్రంలోమంగళవారం ధర్నా నిర్వహించారు. పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, మధూకర్, అశోక్, రాచన్న, మోహన్‌రెడ్డి, తదితరులు మాట్లాడుతూ10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఎన్నడు ఎరువుల కొరత రాలేదని రైతులు సుఖశాంతోషోలతో జీవించారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నేటికి నెరవేర్చలేదని, కనీసం రైతులకు సరిగ్గా ఎరువులు అందివ్వని దుస్థితిలో ఉందనీ వారన్నారు. రైతులకు రుణమాఫీ సగం సగం చేసి చేతులు దులుపుకున్న ప్రభూత్వానికి రైతులు సరైనా గనపాటం చెప్పుతారనీ వారన్నారు. రైతులకు సకాలంలో ఎరువులు అందివ్వాలనీ కోరుతూ డిప్యూటి తహాశిల్దార్‌కు మొమోరండానిన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో గఫార్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఇద్దరు బాల కార్మికులకు విముక్తి

నందిగామ ఆగస్టు 26 ప్రభాతవార్త

నందిగామ మండలంలోని మేక గూడ పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న బ్లూ టెక్ పరిశ్రమలో పనిచేస్తున్న బిఆర్ రాష్ట్రానికి చెందిన విక్రమ్ కుమార్ (14), దీపక్ కుమార్ (12)లకు మంగళవారం కొత్తూరు సిపిఐ బికేయం నాయకులు ఎల్లయ్య, సిపిఐ మండల కార్యదర్శి షకీల్, మహిళా నాయకురాలు వేదవతి లు విముక్తి కల్పించారు. ఇద్దరు బాల కార్మికుల విషయమై, పరిశ్రమ ముందు గొడవ జరుగుతుందని విషయం తెలిసిన స్థానిక ఎస్సై యాదయ్య ప్రత్యేక చొరవ తీసుకొని చైల్డ్ లేబర్ అధికారి సంజయ్ కుమార్, లేబర్ అధికారి యాదగిరి ల దృష్టికి తీసుకెళ్లారు. పరిశ్రమ యజమాని మూడు నెలలుగా పరిశ్రమలో పనులు చేయిస్తూ ఇబ్బందులకు గురి చేసినట్లు ఎస్సై ముందు బాలకార్మికుల కన్నీరు మున్నీరయ్యారు. బాల కార్మికులతో పని చేయిస్తూ, వారి బంగారు భవిష్యత్తును నాశనం చేస్తున్న పరిశ్రమ యజమానిపై చర్యలు తీసుకోవాలని కార్మిక నాయకులు ఎల్లయ్య, షకీల్, మహిళా నాయకురాలు వేదవతి డిమాండ్ చేశారు. ఈ సంఘటన విషయంపై సమగ్ర దర్యాప్తు చేపట్టారు.

పరిగి రోడ్డు ఇక రాజమార్గం...

- ప్యాచ్, డామేజ్ వర్స్‌కు గాను 5.50కోట్ల నిధులు మంజూరు.

- మరో నెల రోజుల్లో పనులు ప్రారంభం కానున్నాయన్న ఎమ్మెల్యే

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.

షాద్‌నగర్ రూరల్, ఆగస్టు 26, ప్రభాతవార్త: షాద్‌నగర్ ముఖ్యకూడలి నుంచి ప్రారంభమయ్యే పరిగి రోడ్డుకు ఇక మహర్ధశ పట్టిందని, ఈ మార్గం రాజమార్గం కానున్నదని షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. రహదారి ప్యాచ్, డ్యామేజీ వర్కులకు గాను. 5.50 కోట్ల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలను మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పట్టణంలోని పరిగి రోడ్డు నిత్యం వాహనాలతో రద్దీగా మారిందని వాహనదారులు, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని కిషన్‌నగర్ రోడ్డు వరకు ఈ రహదారిని అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా మీషన్ భరగీథ పనులు వల్ల రోడ్డు పై లీకేజీలు ఏర్పాడటం, పెద్ద పెద్ద వాహనాలు వెల్లడం వల్ల రహదారి పూర్తిగా గుంతల మయంగా మారడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని ఈ విషయాలను పరిగణలోకి తీసుకొని ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో అభివృద్ధి పనులకు గాను రూ.5.50కోట్లను మంజూరు చేయించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ నిధులతో పరిగి రోడ్డును ఆధునీకరించి అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. సంబంధిత పనులు నెల లోపు ప్రారంభమవుతాయని ఆయన మీడియాకు తెలిపారు. అదేవిధంగా రహదారిలో మధ్య మధ్యలో ఫ్లడ్ లైట్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పట్టణంలోని మెయిన్ రోడ్డు విస్తరణకు కొన్ని అడ్డంకులు ఉన్నాయని వాటిని త్వరలో పరిష్కారించి ఆ రహదారి పనులను సహితం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాశీనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జీవాలకు ముందస్తుగా వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి

రేగడి దోస్వాడ గ్రామంలో గొర్రెలకు వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్న పశువైద్యులు చంద్రశేఖర్ రెడ్డి, సిబ్బంది.

షాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త: జీవాలకు వ్యాధులు రాకుండా ముందస్తుగా నిరోధక టీకాలు వేయించాలని షాబాద్, రేకటి దోస్వాడ పసి వైద్యులు స్రవంతి, చంద్రశేఖర్ రెడ్డ